

- ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి
- ఆప్ ప్రతిష్టకు సవాల్ కానున్న ఎన్నికలు
- వరుసగా మూడోసారి విజయంతో హ్యాట్రిక్‌పై కన్ను
- ప్రతిష్టగా తీసుకుని పోరాడుతున్న బిజెపి



2వ పేజీలో...

# ఢిల్లీలో ముక్కోణపు సిరీస్..!



## రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ

# విప్లవం

2వ పేజీలో...

- కాలుష్య రహిత వాతావరణం ఏర్పాటు
- గ్రీన్ ఎనర్జీ ద్వారా రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు
- హరిత ఇంధన ఉత్పత్తులకు డిమాండ్
- మీడియాతో ఇష్టాగోష్టిలో చంద్రబాబు

- నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన
- పలు నమూనాలు పరిశీలించిన సిఎం
- ఉస్మానియాపై అధికారులతో సమీక్ష
- పలు నమూనాలు పరిశీలించిన సిఎం
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్



2వ పేజీలో...

## కార్పొరేట్‌కు దీటుగా

# ఉస్మానియా ఆసుపత్రి

## పడిపోయిన రూపాయి విలువ



### ప్రధాని మోడీ సమాధానం చెప్పాలన్న ప్రియాంక

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ భారీగా పడిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలన్నారు. శుక్రవారం రూపాయి విలువ ఒక్కసారిగా 16 పైసలు క్షీణించి చరిత్రలోనే తొలిసారిగా 86.04కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. 'చరిత్రలోనే తొలిసారిగా రూపాయి మారకం విలువ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో డాలరుతో రూపాయి మారకం విలువ 58-59 గా ఉండేది. అప్పట్లో నరేంద్ర మోదీ రూపాయి విలువను ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపెట్టేవారు. డబ్బు విలువ ఏ దేశంలోనూ ఇంతగా పడిపోదని, అంతా తనకే తెలుసని చెప్పేవారు. మరి ఇప్పుడేమైంది. ఆయనే ప్రధానిగా ఉన్నారు. పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది. రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది. అందువల్ల దేశ ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

## కెటీఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిస్తున్నారు



2వ పేజీలో...

- ఫార్ములా కేసులో అవినీతి అన్నది ఎసిబి, ఇడి తేలుస్తాయి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: కెటిఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిసతున్నారని, ఆయనకు ఎలా బుద్ధి చెప్పాలో వారికి తెలుసని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అభివృద్ధికి వినియోగిస్తాం
- సాగర్ ఆదివాసీ సభలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



3వ పేజీలో...

## ఆదివాసీల

# సంక్షేమం

## కోసం కాంగ్రెస్ కృషి

2వ పేజీలో...

## సమాచారాన్ని తొక్కిపెట్టాలనుకోవడం

# దారుణం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11 : సుంకిశాల ఘటనపై విజిలెన్స్ నివేదికను సమాచార హక్కు చట్టం కింద ఇవ్వకుండా తొక్కిపెట్టడం దారుణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఒక నిర్మాణ సంస్థ చేసిన ఘోర తప్పిదాన్ని..

3వ పేజీలో...

## నేటినుంచి పరేడ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్

### పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి జూపల్లి

సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఈ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు.



## బంగ్లాదేశ్ సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలు



2వ పేజీలో...

### భగ్నం చేసిన సరిహద్దు బలగాలు

నేతలు అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడంతో ఆప్ ప్రతిష్ట కొంత మసకబారింది. మరోవైపు ఆప్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలో ఆప్‌కు గతంలో ఉన్న ఛరిష్మా కనబడడం లేదు. అందువల్ల బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రధానంగా ఢిల్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది.. ఎందుకంటే దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీలో ఏ పార్టీలో అధికారంలోకి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఢిల్లీలో ఎవరు గెలుస్తారో అటుంచితే అసలు ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు మొదలయ్యాయి.. మొదటిసారిగా ఎవరు అధికారంలోకి వస్తారు అనే విషయాలపై ఒక్కసారి వెనుక్కు వెళదాం.. ఢిల్లీ లెజిస్లేటీవ్ అసెంబ్లీ మొదటిసారిగా మార్చి 7 1952న పార్ట్ సీ కింద ఏర్పాటైంది. దీనిని హోంమంత్రి కట్జూ ప్రారంభించారు. అసెంబ్లీలో అప్పుడు 48 మంది సభ్యులు ఉన్నారు. ఢిల్లీ ప్రధాన కమిషనర్‌కు సలహాదారు పాత్రలో మంత్రుల మండలి ఉంది. అయినప్పటికీ చట్టాలు చేసే అధికారాలు కూడా దీనికి ఉన్నాయి. మొదటి మంత్రి మండలికి చౌదరి బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఆయన ఢిల్లీకి మొదటి ముఖ్యమంత్రి కూడా. అయితే 1953 రాష్ట్రాల పునర్వవస్థీకరణ కమిషన్, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా రాజ్యాంగ సవరణకు దారితీసింది. ఇది నవంబర్ 1 1956 నుంచి ఆమలులోకి వచ్చింది. దీని అర్థం ఢిల్లీ ఇకపై పార్ట్ సీ రాష్ట్రం కాకుండా యూనియన్‌గా మార్చబడింది. భారత

@BJP4India @INCIndia @AamAadmiParty

రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలనలో పాలించబడింది. దీంతో అప్పటి వరకు ఉన్న శాసన సభ, మంత్రి మండలి కూడా ఒక్కసారిగా రద్దయ్యాయి. తదనంతరం ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1957 అమల్లోకి వచ్చింది. అలాగే 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 56 మంది ఎన్నికై, ఐదుగురు నామినేట్ చేయబడిన సభ్యులతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అధిపతిగా నియమించారు. అయితే కౌన్సిలుకు శాసన అధికారాలు మాత్రం లేకుండాపోయాయి. ఇలా 1990 వరకు కొనసాగుతూ వచ్చింది. మళ్లీ 1993 సంవత్సరంలో ఢిల్లీ 70 శాసన సభా శాసన సభ ఏర్పాటైంది. అయితే 1993 నుంచి 2008 జరిగిన నాలుగుసార్ల ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చారు. ఒకసారి బీజేపీకి ఇస్తే, మిగిలిన మూడుసార్లు కాంగ్రెస్సుకు ఇచ్చారు. మొట్టమొదటిసారిగా 2013లో జరిగిన ఎన్నికల్లో హంగు వచ్చింది. ఇందులో బీజేకీ 32 సీట్లు వచ్చి అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటికి పార్టీ స్థాపించి ఒక ఏడాది మాత్రమే అయిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి 28 స్థానాలను కైవశం చేసుకుంది. కేవలం 8 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఆప్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అవినీతి నిరోధక ఎజెండాపై అదికారాన్ని జేజిక్కించుకున్న ఆప్ పార్టీ అవినీతిని దర్యాప్తు చేయటానికి స్వతంత్ర సంస్థను రూపొందించటానికి జన్‌లోక్‌పాల్ బిల్లును ఆమోదించటానికి ముందుకొచ్చింది. కానీ దాని పదవీకాలం రెండు నెలలలోపే ఉండటంతో ఆప్ జాతీయ కన్వీనర్, మొదటిసారి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో విఫలమయ్యారు. దీంతో ఆయన

అనేక సంక్షేమ పథకాలు అమలుతో ఆప్ పార్టీ 2020 మరోసారి భారీ మెజార్టీ విజయం సాధించింది. అయితే 2025 కంటే కొంచెం తక్కువగా 62 సీట్లు మాత్రమే వచ్చి 53.57 శాతం ఓట్ల శాతానికి సాధించింది. బీజేపీకి 8 స్థానాలు రాగా ఓట్లు శాతం 38.51 శాతానికి పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కూడా ఖాతా తెరవకుండాపోయింది. అయితే 2025 ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది వీడని చిక్కుముడిగా మిగిలిపోయింది. ఎందుకుంటే ఇప్పుడు 2024 గత రెండేళ్లుగా ఆప్‌పార్టీకి అవినీతి మరకలు అంటుకొని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు హోమంత్రి కూడా జైలు ఊసలు లెక్కించారు. ఇంకా ఆ కేసుపై విచారణ కూడా నడుస్తునే ఉంది. అందుకే ఈ ఎన్నికలు ఆప్‌పార్టీకి చాలా కీలకంగా మారాయి. ఒకవేళ ఈ ఎన్నికల్లో ఓడిపోతే బీజేపీ నుంచి మరింత ఒత్తిడి పెరిగి ఇంకా అనేక కేసులు బనాయించే అవకాశం ఉంది. ఇక బీజేపీకి విషయానికొస్తే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సమయాల్లో కేవలం ఒకేసారి ఒక్కసారి అధికారంలోకి రావటం, ఢిల్లీ దేశ రాజధాని కావడం దానికి పరువు ప్రతిష్టకు సవాల్‌గా మారింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాకున్నా అటు ఆప్ పార్టీని, బీజేపీ ఓట్ల పరంగా ఏ మేరకు దెబ్బతిస్తుందో వేచి చూడాలి. అయితే 2024 జరిగిన లోక్‌సభ ఫలితాలను బట్టి చూస్తే 52 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉండగా, 10 స్థానాల్లోనే ఆప్‌పార్టీ ఆధిక్యత కనపిస్తుంది. 8 స్థానాల్లో మాత్రం కాంగ్రెస్ బలంగా కనిపిస్తున్నట్లు ఫలితాలు వచ్చాయి. మరీ వచ్చేనెల 5న జరిగే ఎన్నికల్లో ఢిల్లీ పీఠం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే..?

తయారయ్యే సౌర, పవన, పనీపడ్ స్టోరేజ్ విద్యుత్‌ను పూడిమాడకకు తెస్తే వాటి ద్వారా హెడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని చెప్పారు. ఉత్పత్తయ్యే హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మీడియాతో ఇష్టాగోష్టి సందర్భంగా హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని దీంతో ఎగుమతులు పెరిగి మనకు లాభం వస్తుందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని తెలిపారు. ఎన్టీపీసీలో బొగ్గు మండించటం ద్వారా వచ్చే కార్బన్ డైయాక్సైడ్‌ని పూడిమడక తెచ్చి హైడ్రోజన్ ఉత్పత్తికి వాడితే కాలుష్యం తగ్గుతుందన్నారు. గ్రీన్ కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టెకోవర్ చేసి గ్రీన్ ఆమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారని చెప్పారు. ఈ ఎ÷-లాంట్ మీద రూ.25వేలకోట్ల పెట్టుబడులు పెడుతున్నారన్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతులు జరుగుతాయని చెప్పారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్సెడ్ గ్యాస్ తయారీకి 500కేంద్రాలు పెడుతోందని వివరించారు. ఒక్కో కేంద్రం రూ.130కోట్ల పెట్టుబడి పెడుతున్నారని చెప్పారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుందని తెలిపారు. ఈ గడ్డి పెంచటానికి ఎకరాకు రూ.30వేల కౌలు రైతులకు రిలయన్స్ చెల్లిస్తుందన్నారు.

## బంగ్లాదేశ్ సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలు

మొదటిపేజీ తరువాయి...

మాల్దా,జనవరి11: బంగ్లాదేశ్‌కు చెందిన సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలను భారత్ సైన్యం భగ్నం చేసింది. శనివారం తెల్లవారు జామున 2.10 సమయంలో దాదాపు 15-20 మంది సాయుధులు భారత్‌లోకి చొరబడే ప్రయత్నం చేశారు. పసిగట్టిన సరిహద్దు భద్రతా సిబ్బంది వారిని పలుమార్లు హెచ్చరించినా వినిపించుకోకుండా సరిహద్దు వైపు దూసుకొచ్చారు. జవాన్ల కళ్లు బైర్లు కమ్మేలా అత్యంత శక్తివంతమైన కాంతిని ప్రసరించే హై బీమ్ ఫ్లాష్‌లైట్లను వినియోగించారు. అంతలోనే జవాన్లపై మారణాయుధాలతో దాడికి దిగారు. తొలుత వారిని భయపెట్టేందుకు జవాన్లు రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినా వెనక్కి తగ్గకపోవడంతో ఆత్మరక్షణ కోసం బీఎస్ఎఫ్ సిబ్బంది కూడా ప్రతిదాడి చేశారు. దీంతో వారంతా తోకముడుచుకొని తిరిగి బంగ్లాదేశ్‌వైపు పారిపోయారు. అనంతరం ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా.. 572 సీసాల ఔషధాలు,హైబీమ్ ఎ÷-లాష్‌లైట్లు, ఆయుధాలు లభ్యమయ్యాయి. ఈ మేరకు బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు ప్రకటన విడుదల చేశారు. మరోవైపు ముర్షిదాబాద్, మాల్దా జిల్లాల పరిధిలోని బంగ్లాదేశ్ సరిహద్దు గుండా అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించేందుకు బంగ్లాదేశీయులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ సిబ్బంది భగ్నం చేశారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రవేశించేందుకు అవకాశమున్నందున నందన్‌పూర్, ఫార్జిపరా, హరినాథ్‌పుర్, చురియంత్‌పుర్ అవుట్‌పోస్టుల్లో భద్రతను బీఎస్ఎఫ్ మరింత కట్టుదిట్టం చేసింది.

## కెటీఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి...

సిఎంను తిడుతూ వాడుతున్న భాష ఆయన దిగజారుడు రాజకీయాన్ని సూచిస్తోందన్నారు. మా ప్రభుత్వం ఏ ఒక్కరి మీద కక్ష్యపూరితంగా చర్యలు చేపట్టడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కారు రేసింగ్ లో చట్టం తన పని తానే చేసుకుని పోతుంది.. కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డినీ లొట్టపీస్ ముఖ్యమంత్రి అన్నారు ఆయన బాషకు నమస్కారం.. ఆయన మాట్లాడే ప్రతి మాటను ప్రజలు గమనిస్తున్నారు.. విచారణ కాకుండా ఈ ప్రభుత్వం ఏ ఒక్కరినీ అరెస్టు చేయదు.. అది బండి సంజయ్ కి కూడ బాగా తెలుసు.. విచారణ లేకుండా ఈ ప్రభుత్వం ఎవరిని అరెస్ట్ చేయరు.. ఏసీబీ రంగంలోకి రాగానే ఈడీ ఎంటర్ వచ్చింది.. స్టేట్ గవర్నమెంట్ పొల్యూట్ అయిందంటే కేంద్ర ప్రభుత్వం కూడా ఈడీ కూడా ఎందుకు రంగంలోకి వచ్చింది.. అందులో అవినీతి జరిగిందని రుజువైంది కాబట్టి ఈడీ రంగంలోకి వచ్చింది అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని వారు ఎవరో రెచ్చగొడితే వాళ్ల మాటలు విని మీరు అభద్రతకు లోనూ కావొద్దని చెప్పుకొచ్చారు. అలాగే, ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు హామీలను నెరవేరుస్తామని పేర్కొన్నారు. ఇక, రైతు బంధు ఇవ్వలేదని, ఇళ్లు ఇవ్వలేదని మాజీ ముఖ్యమంత్రి టీం దుష్ప్రచారం చేస్తుంటుంది. వారి అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు అని చెప్పారు. అలాగే, యోగ్యమైన భూమి ఉన్న వారందరికీ రైతుబంధు అందిస్తాం.. కానీ, రియల్ ఎస్టేట్ భూములకి మాత్రం ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం చెల్లించదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఇక, రైతు బంధు విషయంలో ఎవరు అభద్రతకు లోనూ కావొద్దు అందరికీ ప్రభుత్వ పథకాలు వస్తాయని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపుల్లో ప్రత్యర్థులు రెచ్చగొట్టే చర్యలకు మీరు లోనూ కావద్దు.. గత ప్రభుత్వంలో ఇల్లు కట్టి వదిలేసిన అన్ని ఇండ్లని పూర్తి చేసి ప్రజలకి అందిస్తాం.. మొదటి విడతగా 3,500 ఇస్తున్నాం.. గ్రామ కమిటీలో అర్హులైన వారికి ఇల్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

## కార్పొరేట్‌కు ధీటుగా ఉస్మానియా ఆసుప్రతి

మొదటిపేజీ తరువాయి...





హైదరాబాద్, యదార్ధవాది ప్రతినిధి, జనవరి11: ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్ల విస్తరణ, ప్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

## సమాచారాన్ని తొక్కిపెట్టాలనుకోవడం దారుణం

మొదటిపేజీ తరువాయి...

దేశ రక్షణకు సంబంధించిన సమాచార హక్కు సెక్షన్లతో ముడిపెట్టి దాచడం మరింత విడ్డూరమని కేటీఆర్ ధ్వజమెత్తారు. మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలనే కమిటీ రిపోర్ట్‌ను ప్రభుత్వం రహస్యంగా ఉంచడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ మేఘా కృష్ణారెడ్డికి మధ్య కుదిరిన చీకటి ఒప్పందమే అని కేటీఆర్ పేర్కొన్నారు. సుంకిశాలలో మేఘా సంస్థ నిర్లక్ష్యం వల్ల రిటైనింగ్‌వాల్ కూలి రూ. 80 కోట్ల ప్రజాధనానికి నష్టం వాటిల్లింది. హైదరాబాద్‌లో పెరుగుతున్న తాగునీటి అవసరాలు తీర్చే సంకల్పానికి గండిపడింది. నిర్మాణ లోపం బయట పడుతుందనే భయంతోనే కమిటీ నివేదికను బహిర్గతం చేయడానికి కాంగ్రెస్ సర్కారు జంకుతోంది. సమాచారాన్ని దాచడం అంటే జరిగిన తప్పును ఒప్పుకున్నట్టే కదా అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేఘా సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని దుమ్మెత్తి పోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించారు. తన జేబు సంస్థగా మార్చుకుని ఢిల్లీ పెద్దల ధనదాహాన్ని తీర్చేందుకు పావుగా వాడుకుంటున్నారు. బ్లాక్‌లిస్టులో పెట్టాల్సిన మేఘా సంస్థకు, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి రూ.4,350 కోట్ల కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టునుకేక్ కోసినట్టు చెరిసగం పంచిపెట్టి భారీ కుంభకోణానికి తెరతీశారు. ఇప్పటికైనా సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలనుమానుకోవాలని,సుంకిశాల ఘటనపై ప్రభుత్వం చేపట్టిన విచారణ నివేదికను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పెండింగ్ బిల్లులకు మోక్షం

అమరావతి, యదార్ధవాది ప్రతినిధి, జనవరి11: సంక్రాంతి కానుకగా పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఆర్థిక శాఖపై జరిగిన సమీక్షలో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక శాఖ స్థితిగతులు, పెండింగ్ బిల్లుల విడుదలపై ఆర్థిక శాఖ అధికారులతో సీఎం చర్చించారు. విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసు శాఖకు సంబంధించిన పెండింగ్ బిల్లులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చిన్నస్థాయి పనులు చేసి పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇవ్వడంపై సీఎం ప్రధానంగా చర్చించారు.

## టెట్ పరీక్షలో గందరగోళం

హైదరాబాద్, యదార్ధవాది ప్రతినిధి, జనవరి11: తెలంగాణలో నిర్వహిస్తోన్న టెట్ పరీక్షలో గందరగోళం నెలకొంది. శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన టెట్ పరీక్షా కేంద్రంలో గందరగోళం చోటు చేసుకుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2గంటలకు మొత్తం 750 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 467 మంది హాజరయ్యారు. సర్వర్ డౌన్ కారణంగా 150 మంది అభ్యర్థులకు టెట్ పరీక్ష నిలిచిపోయింది. దీంతో పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల




కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. అభ్యర్థులకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులు శంషాబాద్-షాబాద్ రహదారిపై బైఠాయించారు.

జీవితంలో ఒక ఆశయం అంటూ లేని వాడు అసలైన పేదవాడు అంటారు'వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైరంగా బ్రతకమని' దేనికి భయపడవద్దని అంటారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంతమంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామిజీ తరచూ అనేవారు. మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపినవారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయన పుట్టినరోజు జనవరి 12 ను 'నేషనల్ యూత్ డే' గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్ధేశం చేశారు. జీవితం నిరాశ నిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయ భ్రాంతులకు గురైనపుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్ళి ఏమిచెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నపుడు ఒక్కసారి స్వామి వివేకానందకి సంబందించిన పుస్తకాలు, సూక్తులను చదవండి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగు తుంది. జీవితానికి అసలైన అర్ధం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు, యుగ పురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేయడం ద్వారా భారత కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద. యువత తమ తెలివితేటలతో ఆధునిక భారత నిర్మాణానికి పూనుకోవడం ద్వారానే ఆయనకు నివాళి అర్పించగలదు.. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఆయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారత దేశం వచ్చిన వివేకానంద రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ఇంతటి ఘనత సాధించిన స్వామి వివేకానంద కేవలం ముప్ఫై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా ప్రకటించింది. వివేకానందుడు తన సందేశంలో భారతదేశ మత సామరస్యాన్ని గురించి, వైవిధ్యాన్ని గురించి వివరించాడు. ప్రాచీన కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో దాడులు ఎదుర్కొన్న నుంచి ఇజ్రాయెలీలు, పార్సీలు వంటివారిని స్వీకరించి హృదయాలకు హత్తుకున్న భారతదేశానికి చెందినవాడినని గర్విస్తున్నానన్నాడు. వివిధ మార్గాల ద్వారా సాగిన మానవులంతా భగవంతుణ్ణి చేరుకుంటారని చెప్పే హిందూ సూక్తులను, భగవద్గీత శ్లోకాన్ని ప్రస్తావించాడు. చారిత్రకంగా ఎన్నో నాగరికతలు, దేశాలను నాశనం చేసిన మూఢభక్తి, మతతత్వాలను సర్వమత సమ్మేళనం దూరం చేస్తుందని విశ్వసిస్తున్నట్టు చెప్పాడు. తరవాత రామకృష్ణ పరమహంస సాహచర్యలో జీవితం గడిపాడు. రామకృష్ణ పరమహంస నుంచి నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నాడు. అలా చదువుకుంటూనే మెల్లగా సన్యాస మార్గంలోకి నడిచాడు. కుటుంబ కష్టాలను ఈడుస్తున్న సమయంలోనే 1886లో రామకృష్ణ పరమహంస మరణించారు. రామకృష్ణులవారు చనిపోయిన తరువాత ఆయన శిష్యులందరూ కలిసి ఒక మఠాన్ని ఏర్పాటు చేసుకుని అందులో ఉండేవారు. వాళ్ళకి నరేంద్రుడు నాయకుడిగా ఉండేవారు. కొంతకాలం తరువాత వివేకానంద దేశమంతటా పర్యటించాలనుకున్నారు. భారతదేశమంతటా ప్రయాణించి భారతీయుల స్థితిగతులను ప్రత్యక్షంగా చూసారు.ఆ సమయంలో పేదవాళ్ళ పరిస్థితి చూసి చలించి పోయారు. భారత దేశం బానిసత్వంలో మగ్గిపోవడానికి, మూఢనమ్మకాలే కారణమని గుర్తించారు. భారతదేశంలోని వివిధ మతాలను వాటి తత్వాలలను అర్ధం చేసుకున్నారు. భారతీయ ఆద్యాత్మిక సందేశాన్ని ఇతర దేశాలకు అందించాలనుకున్నారు. అలా దేశమంతా పర్యటిస్తూ చివరికి కన్యాకుమారి చేరుకున్నారు. అక్కడ సముద్రంలో కొంత దూరంలో కనపడుతున్న ఒక చిన్న కొండ లాంటి ప్రదేశానికి ఈదుకుంటూ వెళ్లి అక్కడ మూడు రోజుల పాటు ధ్యానం చేసారు. ఆ ధ్యానంలో తాను ఇన్ని రోజుల నుండి చుసిన వాటిని స్పృష్టంగా అర్ధం చేసుకున్నారు. పాశాత్య దేశాలకు వెళ్లి భారతదేశపు గొప్పతన్నాని చాటాలని అలాగే తిరిగి వచ్చిన తరువాత నిరాశ నిస్పృహలతో నిండిపోయిన భారతీయులను మేల్కొలపాలని నిర్ణయించు కున్నారు. అయితే చికాగో లో జరగబోయే సర్వమత మహా సభలకు వెళ్లాలని, అక్కడ భారతదేశ గొప్పతన్నాని, ఆధ్యాత్మికను చాటి చెప్పాలనుకున్నారు. అలా షికాగో ద్వారా భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారు. 1893 సంవత్సరం సెప్టెంబర్ 11 న తేదీన ప్రారంభమయ్యాయి. ఇతర మతాలకు చెందిన గొప్ప గొప్ప వాళ్ళందరూ.. సూటు బూట్లతో రెడీ అయ్యి ఉంటారు. కానీ వివేకానంద దుస్తులు, వేషధారణ చూసి ఆయన్ని ఎవరూ కూడా గౌరవించలేదు. చులకనగా చూస్తారు. సభలో ఒక్కొక్కరుగా లేచి వాళ్ళ మతాల గొప్పతనం గురించి మాట్లాడుతుంటారు. చివరగా స్వామి వివేకానంద వంతు రానే వచ్చింది. స్వామిజి నిల్చుని గంభీరమైన గొంతుతో 'అమెరికా దేశపు సోదర సోదరీ మణులారా' అని పలకరించే సరికి ఆ ఒక్క పిలుపికి సభలో ఉన్న 4000 మందికి పైగా జనం లేచి 2 నిమిషాల పాటు ఆగకుండా చప్పట్లు కొట్టారట. అప్పటి వరకు అందరు 'లేడీస్ అండ్ జెంటిల్ మెన్' అంటూ స్పీచ్ మొదలు పెట్టారు కానీ వివేకానంద సోదర సోదరీమణులారా అని పలకరించేసరికి ఆ పిలుపులో ఆత్మీయత వాళ్ళ హృదయాలను తాకింది. ఏ స్వార్థం లేని పిలుపుకి కొంతమంది కన్నీరు కూడా కార్చారు. ఆ చప్పట్ల శబ్దం ఆగిన తరువాత ఆయన భారతదేశ గొప్పతనం గురించి మన దేశంలో ఆధ్యాత్మికత, సనాతన దర్మం, సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రసంగించారు. దానితో సభ మొత్తం చప్పట్లతో మారుమోగిపోయింది. సభలో ఉన్న మేధావులు, గొప్ప గొప్ప వాళ్లంతా తమ స్థాయిని కూడా మర్చిపోయి చిన్న పిల్లల్లా ఎగబడుతూ స్టేజి వద్దకు వచ్చి స్వామిజీకి షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అప్పటి వరకు భారత దేశం అంటే, మూఢ నమ్మకాలతో, చెట్లకు పుట్లకు పూజలు చేసే ఒక అనాగరికమైన దేశం అనే భావన ఉన్న వాళ్లందరికీ భారత దేశం పట్ల ఉన్న అపోహలను తొలగించారు. గౌరవం కలిగేలా చేసారు. భారత దేశపు స్థాయిని పెంచారు. ఆ తరువాత కూడా చాలా కాలం పాటు దేశమంతా పర్యటిస్తూ ప్రసంగాలు చేస్తూ, రామకృష్ణ మఠాన్ని అభివృద్ధి చేస్తూ వచ్చారు. 1902 సంవత్సరం జులై 4 తేదీన రాత్రి 9 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఈ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు. ఇండోనేషియా, శ్రీలంక, నేపాల్, స్కాట్‌లాండ్, మలేషియా, ఇటలీ, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ సహా మొత్తం 50 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ప్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఫెస్టివెల్ ఉంటుందన్నారు. గ్రామాల్లో కూడా సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించేలా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రాచీన కట్టడాలను, దేవాలయాలను పరిరక్షించాల్సి ఉందన్నారు. తెలంగాణ టూరిజం అందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు.





# ఆదివాసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి

మొదటిపేజీ తరువాయి...



నల్లగొండ, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: ఆదివాసీల కోసం చట్టాలు చేసి వాటిని అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇక, చట్టాలను అమలు చేయించుకునే బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత నాది అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టే.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు అవుతుంది.. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్ నిధులను పకడ్బందీగా ఖర్చు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లో ఆదివాసి ప్రజా ప్రతినిధుల సాధికారత శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఒక లక్ష రూపాయలు అదనంగా ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారుల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే ఉంటారు.. ఒక్క రక్తం చుక్క బయటకు రాకుండా పేదల కోసం తెచ్చిన గొప్ప పథకం ఉపాధి హామీ పథకం.. పోసా చట్టన్ని, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతు బంధు ఉండదని బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసింది.. కానీ, తాము అధికారంలోకి వచ్చాక మారో 2 వేలు అదనంగా కలిపి మొత్తం 12 వేల రూపాయలను ఇవ్వబోతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, కాంగ్రెస్ నేత కొప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి తొక్కిసలాట బాధితులకు పరిహారం

తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: తిరుపతి తొక్కిసలాట ఘటనలో బాధితులకు పరిహారం పంపిణీ కోసం తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు బోర్డు సభ్యులతో రెండు బృందాలను నియమించారు. మృతుల కుటుంబాలు, గాయపడిన వారికి ఆదివారం నుంచి ఈ బృందాలు పరిహారం చెక్కులు అందజేయనున్నాయి. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున, కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వనున్నారు. మృతుల కుటుంబాల్లో పిల్లలకు విద్య అందించేందుకు వివరాలు సేకరించనున్నారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరికి రూ.5 లక్షలు చొప్పున, గాయపడిన 31 మందికి రూ.2లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నారు.



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11 : నేతన్నల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అనడానికి చేనేత అభయ హస్తం పథకం నిదర్శనమని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం పద్మశాలి చేనేత కార్మికులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత నాయకులు మాట్లాడుతూ చేనేత అభయహస్తం పథకాన్ని ప్రారంభించి చేనేత సమగ్ర అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పద్మశాలి చేనేత కార్మికుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్న మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు పద్మశాలి నాయకులు మాట్లాడుతూ నేత కార్మికుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అనడానికి ఈ ఉత్తర్వులు నిదర్శనమని తెలిపారు.చేనేత కార్మికులకు పొదుపు పథకం, బీమా పథకం, చేనేత భరోసా పథకం, చేనేత కార్మిక సంబంధించిన బకాయిలకు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా పలువురు చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో కూడా చేనేత కార్మికులకు నిబంధనలను సరళీకృతం చేసి అందరూ లబ్ధి పొందేటట్టుగా పలు కార్యక్రమాలను రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బూర్ల రాజయ్య పట్టణ పద్మశాలి సంఘం నాయకులు కొండ సత్యనారాయణ, గాజుల భగవాన్, వడ్డేపల్లి వెంకటరమణ, గోలి వెంకటనారాయణ, సబ్బని వెంకటేశం, వేముల వెంకటేశం, గొల్లపల్లి కనకయ్య, వడ్డేపల్లి బాలయ్య, కోమటి నారాయణ, లక్ష్మీపతి,కొండి గణపతి, దూడం నాగభూషణం, పోలు శ్రీనివాస్, మోర శ్రీహరి, సాదుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత అభయహస్తం నేతన్నలకు ఎంతో మేలు

### -సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11 : 168 కోట్లతో చేనేత అభయ హస్తం ద్వారా నేతన్నలకు పొదుపు , భద్రత , భరోసా పథకాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలపడం హ ర్షనీయమని సూర్యాపేట చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కడారి బిక్షం అన్నారు. శనివారం జిల్లా చేనేత సహకార సంఘంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. రాష్ట్రంలోని చేనేత, జౌళి కార్మికులకు ఈ అభయ హస్తం పథకం ద్వారా అభివృద్ధికి భరోసా కలుగుతుందని అన్నారు. నేతన్న పొదుపు నిధి కింద 115 కోట్లు, నేతన్న భద్రతకు 9 కోట్లు, నేతన్న భరోసా కు 44 కోట్లు కేటాయించడం చాలా సంతోషకరమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపిన వెంటనే చేనేత , జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్య ర్ కు ఉత్తర్వులు జారీచేసి మా నేతన్నలకు ఇది సంక్రాంతి కానుక ఇచ్చారు అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. నేతన్నలకు మేము అండగా ఉన్నామని మరోసారి నిరూపించారు అని తెలిపారు.చేనేత అభయ హస్తం పొదుపునిది, భద్రత , భరోసా మూడు పథకాలకు ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి , మాజీ మంత్రివర్యులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , జౌళి శాఖ ఉమ్మడి జిల్లా ఏడి ద్వారక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .అలాగే సూర్యాపేట జిల్లా చేనేత సహకార సంఘం శిథిలావస్థకు చేరుకుందని దీనిని పునర్నిర్మాణానికి మాజీ మంత్రివర్యులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి సహాయ సహకారాలతో పునర్నిర్మాణానికి అవకాశం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు నరసింహారావు, కోశాధికారి బాల్నే మల్లయ్య, ఆ సంఘ నాయకులు నాగుల శ్రీనివాస్ , ముశం హరి , యలగందుల సాయినేత, సంగిశెట్టి ఆంజనేయులు, మోత్కూరి మధు, ముషం వెంకటనారాయణ, రుద్ర దామోదర్ , యలగందుల లక్ష్మయ్య, జెల్ల శివాజీ, సూరపల్లి మార్కండేయ , భీమనపల్లి వెంకటేశ్వర్లు జెల్లా సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఘనంగా ఆశీర్వద సువార్త స్వస్థత సభలు

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11 : సూర్యాపేట బె తెస్థ మినిస్ట్రీస్, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ను తన నివాసంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, సలహాదారులు, చార్లెట్ హెూం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ దేవిడ్ రాజు ల ఆధ్వర్యంలో పలువురు పాస్టర్స్ జిల్లా వ్యాప్తంగా వచ్చి బిషప్ దుర్గం ప్రభాకర్ ను పరామర్శించి ప్రార్ధించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ ఆది, సోమ, మంగళవారం లలో మూడు రోజులు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో జరిగే ఆశీర్వద, సువార్త, స్వస్థత సభలకు పోలీస్ వారు సంక్రాతి పండుగ ను చూపుతూ ఒక్కరోజు మాత్రమే పర్మిషన్ ఇవ్వడం చాలా బాధాకరం అనీ అన్నారు, అనతరం బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాకు ఫోన్ చేసి దైర్యం చెప్పిన బిషప్స్, పాస్టర్స్, క్రైస్తవులందరు ప్రత్యక్షముగా, పరోక్షంగా ఫోన్ ద్వారా దైర్యం చెప్పిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ, దేవుని చిత్తం అయితే మళ్ళీ గొప్పగా దేవున్ని మహిమ పరచటానికి మీటింగ్స్ ఏర్పాటు చేసుకుందాం అనీ ప్రార్ధన చేయవలసినదిగా రిక్వెస్ట్ చేశారు. ఈ కార్యక్రమం లో చివ్వేంల మండల అధ్యక్షులు రెవ గుగులోతు బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లక్షలతో నిర్మాణానికి శంఖు స్థాపన చేసిన మంత్రి పైన కూడా కట్టడానికి మంజూరు చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. హమాలీలు ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలి. వారికి ఏ మందులు అవసరమున్న ఉచితంగా ఇప్పిస్తా అందరికీ హెల్త్ చెకప్ చెపించాలి అని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. మీ పిల్లలను మంచిగా చదివించండి. అప్పుడే భవిష్యత్ బాగుంటది. రాష్ట్రంలో ఎక్కడైనా గురుకుల పాఠశాలలో చదువుకోవచ్చు .అక్కడ మంచి విద్యతో పాటు నాణ్యమైన ఆహారం ప్రభుత్వం ద్వారా అందిస్తున్నాం.నేను హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి , రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న నేను రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తను హుస్నాబాద్ వాళ్ళు నన్ను స్వేచ్ఛగా కలవవచ్చు. అన్నారు, 6 వ వార్డులో ఎల్లమ్మ చెరువు వద్ద షాదీఖానాల కోసం గత శాసనసభ్యులు కోటి రూపాయలు ఇచ్చి ఎకరం స్థలం కేటాయించారు,ఆ భవనం పూర్తి చేసి అన్ని రకాలుగా వాడుకుంటామని మైనారిటీలు చెప్పడంతో మరో 45 లక్షలతో మైనారిటీ లకు షాదిఖానా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రానికి శంఖు



స్థాపన చేశారు . ఇది పూర్తి చేసే బాధ్యత నాది అంటూ నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు వేములవాడ ,సిరిసిల్ల , జమ్మికుంట, హుస్నాబాద్ ప్రాంతాల్లో మజిద్ ల అభివృద్ధికి 5 లక్షల చొప్పున ఇవ్వడం జరిగింది.కరీంనగర్ ఉర్దూభవన్ లో గతంలో 50 లక్షల కేటాయించడం జరిగింది.. నా తర్వాత ఎవరు రూపాయి కేటాయించలేదు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీలకు భవనాలు మాత్రవే కాదు విద్యా ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. స్థానిక మల్లె చెట్టు చౌరస్తాలో గల మున్సిపల్ కాంప్లెక్స్ భవనంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా ఏర్పాటు చేసిన పల్లె రుచులు ఫ్యామిలీ రెస్టారెంట్ క్యాంటీన్ ప్రారంభించారు. క్యాంటీన్ లో వివిధ రకాల ఆహార పదార్థాలను రుచి చూసి ఆరోగ్యకరమైన నాణ్యమైన ఆహారపదార్థాలు అందించాలి,మహిళా సంఘాల గౌరవాన్ని పెంచేవిధంగా ఈ క్యాంటీన్ నడవాలి,మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి.మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోంది, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ లో 600 నూతన బస్సులను కొనుగోలు చేస్తున్నాం. సోలార్ ,కోళ్ల పెంపకం , పట్టు పరిశ్రమ తదితర వాటిని మహిళా సంఘాలు ఉపయోగించుకోవాలి,వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న అక్క చెల్లెలు ను అభినందిస్తూ పోటిలతో పాటు మీ జీవితంలో ఉజ్వల భవిష్యత్ ఉండేలా నిర్ణయాలు తీసుకోవాలి తెలిపారు.

స్థానిక విద్యానగర్ లోని శ్రీ రామలింగేశ్వర దేవస్థానం ప్రక్కన నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి మాట్లాడుతు ప్రతి సంవత్సరం ఆధ్వర్యంలో ముగ్గుల, వంటల పోటీలు నిర్వహించి ఆచార సాంప్రదాయాలను, పండగ విశిష్టత గురించి తెలిపారు, ఈ పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు 10 కన్సోలేషన్ పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపెంట్స్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఈ సి ఆఫీసర్ శింగిరికొండ రవీందర్, తోట శ్యాంప్రసాద్ , పబ్బతి వేణుమాధవ్, డిస్ట్రిక్ట్ ఇన్చార్జి గోసేవ మిట్టపల్లి రమేష్ , చల్లా లక్ష్మీకాంత్, వంగవీటి రమేష్, మిర్యాల సుధాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్ ,వనిత క్లబ్ సెక్రటరీ పాలవరపు భవాని, లకు మారపు పద్మజ, గుండా సుధా మాధురి తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ కథా రచయిత శరంశెట్టి కాంతారావు మాట్లాడుతూ మా ఆనంద బొమ్మలు అద్భుతం అంటూ, బుద్ధుడి ప్రథమ శిష్యుడు ఆనందుడే అంటూ అభినందించారు. మరొక అతిథి గోల్డ్ మెడలిస్ట్, డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ అలుపెరుగని చిత్రకారుడిగా 6నెలలు శ్రమించి బొమ్మలు వేశాడని ఆనంద్ ను అభినందించారు. తాను కుట్టిన ఊరు ఫనిగిరి, అన్న తల్లిదండ్రుల రుణం తీర్చుకున్నారని, సూర్యాపేట పేరును అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాడని ఆనంద్ ను ప్రశంసించారు. ఈ వేడుకలో ప్రముఖులు, చిత్రకారులు కాసుల పద్మావతీ, కోట ప్రసన్నజ్యోతి, అనుపోజు ప్రభాకర్, పురుషోత్తం ఎందరో ప్రదర్శన తిలకించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఫణిగిరి బుద్ధిష్టి సైట్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## జిల్లాలోకి గోసంరక్షణ పాదయాత్ర



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11 : గోరక్షణ, భూరక్షణ మనందరి రక్షణ కోసం ఒక గోమాత తో సెప్టెంబర్ 27 నా కాశ్మీర్ లాల్ చౌక్ నుండి బాలకృష్ణ గురు స్వామి కాలినడకన బయలు దేరి 9 రాష్ట్రాలు దాటి జనవరి 11 వ తేదిన పట్టణంనకు రావడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణం లోని హిందూ బంధువులు అందరు వారికీ కొత్త బస్సు స్టాండ్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గురు స్వామి మాట్లాడుతూ గోవులను సంరక్షణ చేసే బాధ్యత ప్రతి ఒక్క హిందువుపైన ఉందన్నారు. నేడు భూమి పూర్తిగా నిస్సారమైపోయిందని గోపంచకం, గోమయ్యము మాత్రవే ఈ భూమిని సారవంతం చేయగలుగుతుందని, అంతరించిపోతున్న భూ సారము ను కాపాడితే ఈ భూమి సస్యశ్యామలంగా ఉంటుందని బాలకృష్ణ గురుస్వామి అన్నారు. గోరక్షణ, భూరక్షణ మన దేశ రక్షణ చేయాలనుకునే ప్రతి భారతీయుడు నా యొక్క రిధి గోమాత తో నాలుగు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు, అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ లు, బి జే పి జిల్లా నాయకులు, చల్లమాళ్ళ నర్సింహా, పాండు రంగా చారి, తన్నీరు వాసు, సీనియర్ గురుస్వాములు వంకాయలపాటి శంకర్, విరబ్రహ్మ చారి,, దూలం నగేష్ ఆధ్యాత్మిక వేదిక నాయకులు నాగవెల్లి ప్రభాకర్, కరుణాకర్ రెడ్డి, ఈగ దయాకర్, పబ్బతి వేణు మాధవ్,సోమయ్య, మొరిశెట్టి సత్యనారాయణ, శ్రీనివాస్, పాదయాత్ర భక్తులు సిద్దు, రాజవర్ధన్ రెడ్డి, ఆర్యా సతీష్, రాజు తన్నీర్ శారద, సాయి ప్రీతి, మణి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ సాగర్ వద్ద విషాదం

మొదటిపేజీ తరువాయి...





సిద్ధిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి11 : సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మార్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండపోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారంతా స్నేహితులు కావడంతో సంక్రాంతి పండుగకు సెలవులు వచ్చేయడంతో ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేయాలని భావించారు. అందుకు వారు సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌కు బయలుదేరారు. అక్కడా బాగా ఎంజాయ్ చేసేందుకు ఏడుగురు యువకులు తమ తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరారు. కానీ అదే వారికి చివరి చూపు అవుతుందని తల్లిదండ్రులు భావించలేదు. సరదాగా గడపడానికి వెళ్లిన వారి వెనకే మృత్యువు ఉందని గ్రహించలేకపోయారు. అనుకున్న విధంగా డ్యాం దగ్గరు చేరుకున్న ఆ ఏడుగురు యువకులు.. ఈత కొట్టాలని భావించారు. అంతా కలిసి డ్యాంలోకి దిగారు.. ఇంతలో ఏం జరిగిందో తెలియదు ఒకరి ఒకరి తర్వాత డ్యాంలో పడి గల్లంతయ్యారు. వీరు మునిగిపోతున్నట్లు గుర్తించిన గత ఈతగాళ్లు వెంటనే రంగంలోకి దిగారు. కానీ అప్పటికే జరగాల్సి నష్టం జరిగిపోయింది. ముందుగా యువకులు గల్లంతయ్యారన్న విషయం తెలిసిన వెంటనే వారి కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం ఏడుగురు యువకుడు డ్యాంలో పడిపోగా.. వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మిగిలిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు గజ ఈతగాళ్ల. వీరి మృతి విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సరదాగా వెళ్లిన తమ బిడ్డలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రుల శోకం వర్ణనాతీతం. యువకుల మృతి వార్త తెలిసి ముషీరాబాద్‌లోనూ విషాదఛాయలు అలముకున్నాయి.



ఏడీఐపీ, రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకాల కింద ఈరోజు 69లక్షల 54వేల 911 రూపాయల విలువైన 675 పరికరాలను జిల్లాలోని 322మంది దివ్యాంగులకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేవలం నాలుగేళ్లలోనే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులు, మహిళలు, వృద్దుల సంక్షేమం కోసం 100 కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. దివ్యాంగుల, వృద్దుల ఆశ్రమాలకు కేంద్రం పెద్ద ఎత్తున నిదులు మంజూరు చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. తాను గత ఐదేళ్లలో ఎన్నడూ కలెక్టరేట్‌కు రాలేదని, ఏ కార్యక్రమంలో పాల్గొనలేదన్నారు. ఎందుకంటే గతంలో నన్ను ఏ కార్యక్రమానికి కూడా పిలవలేదని, కలెక్టరేట్‌కు వెళితే.. వెంటనే బాధ్యులను బదిలీ చేసే వాళ్లని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో తనను ఎన్నడూ పిలవని ఆ పార్టీ నేతలు ఇప్పుడు కలెక్టర్‌నే దూషిస్తున్నారని, అధికారులను పట్టుకుని తిట్టడం వారి అవివేకమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కబ్జా చేసిన స్థలాలు, భవనాలన్నీ స్వాధీన పర్చుకోవాలన్నారు. గతంలో ఎకరాలకు ఎకరాలు కబ్జాలు చేసి దోచుకుంటామంటే చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేమన్నారు. ప్రభుత్వ భవనాలకు, మంచి పనులు చేయాలంటే ప్రభుత్వ స్థలాలు లేకుండా చేశారన్నారు. అలాగే సిరిసిల్ల జిల్లాలో త్వరలోనే నవోదయ స్కూల్ త్వరలో మంజూరు కాబోతోందని, ఇప్పటికే కేంద్రానికి ప్రతిపాదనలు వెళ్లాయన్నారు. గతంలో ప్రసాద్ స్కీం కింద నిధులిస్తాం.. ప్రతిపాదనలు పంపాలని కోరితే నాటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించిందని, అతి త్వరలోనే వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీంలో చేర్చుతామన్నారు. నేను ఎంపీగా, కేంద్ర మంత్రిగా గెలిచానంటే మీరు పెట్టిన భిక్షేనని, మీరు గెలిపిస్తేనే ఈ స్థాయికి వచ్చానని, అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు. కేంద్రం నుండి అవసరమైన నిధులన్నీ తెచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తానన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగుడికి పరికరాలిచ్చి అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా దివ్యాంగులు మిగిలి ఉంటే వాళ్ల జాబితా కూడా సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఇకపై ఏ ఒక్క దివ్యాంగుడి నోటి నుండి నాకు పరికరం అందలేదనే మాట రావొద్దన్నారు.

# కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపండి

**-వద్దే ఓబన్న చరిత్ర చిరస్మరణీయం**
**-కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**
**-నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ**





సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11: తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వద్దే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, వారి జీవితం అందరికీ ఆదర్శమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన వద్దే ఓబన్న 218వ జయంతి వేడుకలను శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజల చేశారు. అనంతరం వద్దే ఓబన్న చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సాధించడం కోసం అనేకమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేశారని, ఆ మహనీయులలో వడ్డే ఓబన్న తొలితరం స్వాతంత్ర సమర యోధుడని, 1857 లో జరిగిన సిపాయిల పోరాట కంటే ముందస్తుగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి అధికారికంగా నిర్వహించు కోవడం చాలా సంతోషంగా ఉందని, మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరించుకోవడం వల్ల వారు అందించిన స్ఫూర్తి విలువలు మనకు తెలుస్తాయని వివరించారు. ఉయ్యాలవాడ నరసింహా రెడ్డికి ప్రధాన అనుచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీ వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని గుర్తు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ పన్నుల విధానానికి వ్యతిరేకంగా ఆయన విరోచిత పోరాటం చేశారని అన్నారు. పేదల భూములను కబ్జాలు చేసినవారు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిపై ఉక్కుపాదం మోపాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలంటే, మంచి పనులు చేయాలంటే ప్రభుత్వ స్థలాలు లేకుండా పోయాయన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు, కేసీఆర్ కుటుంబం ధరణి పేరుతో ప్రభుత్వ భూములన్నీ ప్రైవేట్ చేశారని మండిపడ్డారు. అలాంటి వారిని ఉపేక్షించొద్దని, బుల్డోజర్లు దించాలని కోరారు. సమాజంలో అన్ని అవయవాలు ఉన్న మనవే అనేక సమస్యలకు సతమతమవుతున్నామని, దివ్యాంగుల ఇబ్బందులు వర్ణణాతీతమన్నారు. దివ్యాంగుల మనోనిబ్బరం, ధైర్యం గొప్పవని, మనమంతా వారికి అండగా ఉంటే చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం

కాదు మన జీవితాలకి మూలం అని తెలియాలంటే ఊరికి దగ్గరలో ఉన్న పాత గడీ, కోటగోడ, పాతగుడి లాంటివి. మనం చిన్న నాడు చదువుకున్న స్కూల్, ఈతకొట్టిన పెద్ద బావి లాంటి ప్రదేశాలన్నీ పిల్లలతో కలసి ఎంజాయ్ చేయాలని ఉంటుంది. పెంకుటిళ్ళు, మట్టిగోడలూ దాటుతున్నప్పుడూ వాటిమీద దృష్టి పడేలా చెయ్యండి. ఒకప్పుడు మనం తిరిగిన ప్లలె ఎలా మారిపోతోందో ఒకసారి గుర్తు చేసుకోవాలని ఎవరికి ఉండదు. అప్పుడప్పుడూ ఆ రోజుల్లోకి వెళ్ళిపోవటం ఇప్పుడు వినటానికి చికాకుగా ఉన్నా గుర్తు చేసుకున్నప్పుడు బాగుంటుంది..... అదే కాదు ఒక్కసారి పిల్లలకి ఇవన్నీ చూపించాక వాళ్ళ ఆలోచనా తీరు ఎలా మారిపోతుందో గమనించొచ్చు.

## వైకాపా కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: విశాఖ వైసీపీ కార్యాల యంలో సంక్రాంతి సంబరాలు ఘ నంగా జరిగాయి.రాష్ట్ర మాహిళ విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి ఆధ్వర్యంలో జరిగిన వేడుకకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ పాల్గోన్నారు.భోగి మంటలు,సంక్రాంతి మగ్గులతో సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, సంక్రాంతి అంటే రైతుల పండుగని,రాష్ట్రంలో గడచిన ఏడు నెలలుగా వ్యవస్థలను నీరు గార్చారని, రైతులకు అన్యాయమే జరుగుతోందని మాజీ మంత్రి అమర్ అన్నారు. సంక్రాంతి రైతుల పండుగ అయినప్పటికీ ఆనందంగా ఉండే పరిస్థితులు లేవని,రైతులను ఆదుకోవడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని చెప్పారు.



వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11 : రాష్ట్రంలో ప్రముఖ శైవ క్షేత్రమైన ఐనవోలు మల్లికార్జునస్వామి మహా జాతరకు సమయం ఆసన్నమైంది. ఇంకో మూడు రోజుల్లోనే స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఏటా సంక్రాంతి నుంచి ప్రారంభమయ్యే ఈ జాతరకు భోగి నుంచి కనుమ రోజుల్లోనే దాదాపు 10 లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉంటుంది.రద్దీ తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యతను ఆలయ పాలకవర్గం తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గత మూడేళ్ల నుంచి ఐనవోలు ఆలయ ట్రస్ట్ బోర్డు వ్యవహారంలో కోర్టు కేసులో చిక్కుకోవడంతో ఇప్పటి వరకు పాలకవర్గ ఏర్పాటుపై ఎలాంటి క్లారిటీ రాలేదు. ఇదిలాఉంటే కొంతమది నాయకులు తామే పాలకవర్గ సభ్యులమంటూ చెప్పుకుంటుండగా.. అధికారులు మాత్రం అధికారికంగా కమిటీ మాత్రం ప్రకటించలేదు. దీంతో ట్రస్ట్ బోర్డు ఉన్నట్టా.. లేనట్టా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.2023 జాతర సమయంలో జనవరి 10 తేదీన దేవాదాయశాఖ ప్రకటించిన ట్రస్ట్ బోర్డు కారణంగా ఆలయంలో వివాదం చెలరేగింది. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా.. అప్పటి ఎమ్మెల్యే అరూరి రమేష్ తనకు సన్నిహితుడిగా ఉండే మజ్జిగ జయపాల్కు ఆలయ చైర్మన్ ఇస్తానని గతంలో హామీ ఇచ్చారు. ఈ మేరకు 14 మంది సభ్యులను ఎంపిక చేసి ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు ప్రపోజల్స్ పంపించారు. ఆ తరువాత జనవరి 10న దేవాదాయ శాఖ ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.ఇందులో మజ్జిగ జయపాల్ కు చైర్మన్ పదవి హామీ ఉండగా.. ఆయనే చైర్మన్ గా ఎన్నుకునేందుకు అంతా రంగం సిద్ధం చేశారు. కానీ ఎండోమెంట్ యాక్ట్ ప్రకారం ఆలయంలో వాటాదారుగా ఉన్న వ్యక్తులకు ట్రస్ట్ బోర్డు సభ్యులుగా అవకాశం ఇవ్వకూడదు. కానీ రూల్ ను పట్టించుకోకుండా ఆలయంలో వాటాదారుగా ఉన్న జయపాల్ కు చైర్మన్ పదవి ఇచ్చేందుకు కసరత్తు చేయడంతో హనుమకొండకు చెందిన పైళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. దీంతో దేవాదాయశాఖ ప్రకటించిన ట్రస్ట్ బోర్డు చెల్లదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికీ దానిపై విచారణ జరుగుతుండగానే గత ఆగస్టు 30న దేవాదాయ శాఖ నూతన నుంచి ట్రస్ట్ బోర్డుపై వివాదం నడుస్తుండగా.. ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర సంక్రాంతి నుంచి ప్రారంభమై ఉగాది వరకు కొనసాగుతుంది. భోగి పండుగ నుంచి ఉత్సవాలు ప్రారంభం కానుండగా.. భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు. కేవలం ఈ మూడు రోజుల్లోనే దాదాపు 10 లక్షల మందికిపైగా భక్తులు తరలి వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇంత పెద్ద ఎత్తున భక్తుల తరలివచ్చే జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయడంలో పాలకవర్గానిదే కీలకపాత్ర. కానీ ట్రస్ట్ బోర్డు విషయం కోర్టు పరిధిలో ఉండటంతో టెంపరరీగా జాతర కమిటీ వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు వర్ధన్నపేటకు చెందిన వ్యక్తిని జాతర కమిటీ చైర్మన్ గా ప్రకటించేందుకు ఎమ్మెల్యే వర్గం పావులు కదుపుతున్నట్లు తెలిసింది. కాగా అదే కమిటీ ట్రస్ట్ బోర్డుగా ఉంటుందని స్థానికంగా ప్రచారం కూడా జరుగుతోందిప్రతిసారి జాతర సమయంలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీరు తదితర వసతులు సరిగా లేక భక్తులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జాతర సమయంలో టెంపరరీ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నా అవి కూడా జనాలకు సరిపోవడం లేదు. దాంతో జాతరలో శానిటేషన్ కూడా ప్రధాన సమస్యగా మారింది.ప్రతిసారి పంచాయతీలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది దాదాపు 500 మందితో పనులు చేయిస్తున్నా.. అక్కడ సేవలందలేని పరిస్థితి నెలకొంటోంది. దీంతో ఈసారి కూడా జాతర సమయంలో భక్తులు ఇబ్బందులు తప్పవనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఓ వైపు పాలకవర్గం లేకపోవడం, ఆఫీసర్లపైనే భారమంతా పడుతుండటం ఇబ్బందిగా మారగా.. అదనపు సిబ్బందిని కేటాయించి భక్తులకు సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# ఈ ఏడాది ఇంటర్ పరీక్షలు..

## వచ్చే ఏడాది నుంచిరద్దు

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: తాజాగా ఇంటర్మీడియట్ విద్యామండలి కొత్తగా ప్రతిపాదించిన సంస్కరణల గురించి వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. అయితే ఈ విధానం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. పబ్లిక్ పరీక్షలకు బదులుగా అంతర్గత పరీక్షల విధానం వచ్చే ఏడాది నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు అమల్లోకి వస్తుందని ఇంటర్ బోర్డు పేర్కొంది. అయితే ఈ ఏడాది మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షల్లో ఎలాంటి మార్పు ఉండబోదని, విద్యార్థులందరూ పరీక్షలకు సిద్ధమవ్వాలని సూచించింది.ఇంటర్ ఫస్ట్ ఇయర్లో కళాశాల స్థాయిలో నిర్వహించే పరీక్షల్లో తప్పనిసరిగా ఉత్తీర్ణత కావల్సి ఉంటుంది. అయితే ఈ మార్కులను ప్రామాణికంగా తీసుకోరు. నైతికత - మానవ విలువలు, పర్యావరణం పరీక్షలు యథాతథంగా ఉంటాయి. వీటిలో ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సూచనలతో మార్పులు చేయనున్నారు. కళాశాల స్థాయిలో నిర్వహిం చే పరీక్షల్లో సైతం భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, జీవశాస్త్రానికి 30 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ యథాతథంగా జరుగుతాయి. మిగతా అన్ని సబ్జెక్టులకు 20 ఇంటర్నల్ మార్కులు ఉంటాయి.కొత్త విధానం ప్రకారం ఇంటర్ సెకండ్ ఇయర్లో ఒక్క ఏడాది మాత్రమే ఇంటర్ బోర్డు పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తుంది. ఈ విధానం 2026-27 విద్యా సంవత్సరంలోనే అమల్లోకి వస్తుంది. వచ్చే ఏడాది 2025-26లో ఇంటర్ ఎన్సీఈఆర్టీ పాఠ్యప్రణాళికకు అనుగుణంగా కొంత సిలబస్ తగ్గిస్తారు. అయితే పరీక్షలు మాత్రం పాత విధానంలోనే జరుగుతాయి. ఇంటర్ సెకండ్ ఇయర్ సిలబస్తోనే పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రస్తుతం గణితం ఏ, బీ పేపర్లుగా 75 చొప్పున 150 మార్కులకు ఉండగా.. రెండింటినీ కలిపి కొత్త పద్ధతిలో వంద మార్కులకు పబ్లిక్ పరీక్ష ఉంటుంది. అలాగే బైపీసీలో ప్రస్తుతం జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం సబ్జెక్టులు విడివిడిగా ఉండగా.. ఈ రెండూ కలిపి 50 చొప్పున 100 మార్కులకు ఉంటాయి. ఈ రెండింటినీ కలిపి జీవశాస్త్రంగా పరిగణిస్తారు. అంతేకాకుండా ప్రస్తుతం పబ్లిక్



పరీక్షల్లో ఒక మార్కు ప్రశ్నలు లేవు. కొత్త విధానంలో 10 శాతం వరకు ఒక మార్కు ప్రశ్నలు ఇవ్వనున్నారు. 8 మార్కుల ప్రశ్నలు తొలగించి 5 లేదా 6 మార్కుల ప్రశ్నలు ప్రవేశ పెట్టనున్నారు. గణితంతో బైపీసీ చదివే సదుపాయం విద్యార్థికి లభిస్తుంది. ప్రస్తుతం ఇది సీబీఎస్ఈలో ఉండగా.. ఇప్పుడు రాష్ట్ర బోర్డులోనూ తీసుకురానున్నారు. ఎంబైపీసీ చదివినవారు ఇంజినీరింగ్, నీట్ రెండింటికీ అర్హులే. ప్రస్తుత విధానంలో ఎంపీసీ గ్రూపు తీసుకుంటే గణితం-1ఏ, 1బీ విడివిడిగా.. భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రంతో పాటు మొదటిభాషగా ఆంగ్లం, రెండో భాషగా తెలుగు/సంస్కృతం/ఇతర భాషలను చదువుతున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తీసుకురానున్న కొత్త విధానంలో గణితానికి ఒకే పేపర్ ఉంటుంది. భౌతిక, రసాయనశాస్త్రాలు ప్రాక్టికల్స్తో కలిపి విడివిడిగా వంద మార్కులకు ఉంటాయి.మొదటిభాష ఆంగ్లం తప్పనిసరి. రెండోభాష స్థానంలో ఏ సబ్జెక్టునైనా ఎంపిక చేసుకోవచ్చు. ఇందులో భాషలతో పాటు ప్రధాన సబ్జెక్టులనూ ఎంపిక చేసుకోవచ్చు. మొత్తం 23 సబ్జెక్టులు అందుబాటులో ఉంటాయి. ఐదు సబ్జెక్టులు తప్పనిసరికాగా ఆరో సబ్జెక్టునూవిద్యార్థి ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ఇంటర్మీడియట్ విద్యామండలి పోర్టల్లోని 23 సబ్జెక్టుల్లో ఏదో ఒకటి చదువుకోవచ్చు. ఒకవేళ ప్రధాన ఐదు సబ్జెక్టుల్లో ఏదైనా ఒక సబ్జెక్టులో ఫెయిలైతే ఆరో సబ్జెక్టు మార్కులను ప్రామాణికంగా తీసుకుంటారు. ఇందులో ఉత్తీర్ణులైతే మొత్తం ఉత్తీర్ణత సాధించినట్లే. ఇక ఇంటర్ సెకండియర్లో ఇచ్చే మార్కుల మెమోలో ఐదు సబ్జెక్టులను ఒక చోట 500 మార్కులకు ఇచ్చి, ఆరో సబ్జెక్టును ప్రత్యేకంగా చూపుతారు. ఆర్ట్స్ గ్రూపు వాళ్లు సైన్స్ సబ్జెక్టులను, అలాగే సైన్స్ వాళ్లు ఆర్ట్స్ సబ్జెక్టులను ఎంపిక చేసుకోవచ్చు.

# ప్రాణాలు తీస్తున్న మంజా...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: చైనా మాంజా.. ఇది సాధారణ దారం కంటే గట్టిగా, పదునుగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీన్ని.. నైలాన్, సింథటిక్ దారానికి గాజు, ప్లాస్టిక్ పొడి పూసి మాంజా తయారు చేస్తారు. గాజుముక్కలను ఇతర రసాయన విషాలను కలపడం వల్ల ఈ దారం కత్తిలాగా మారుతోంది. అదే ఇప్పుడు మనిషి పాలిట ఉరితాడుగా మారింది. 2017లోనే చైనా మాంజా ఉత్పత్తి, నిల్వ, అమ్మకాలపై జాతీయ హరిత ట్రిబ్యునల్ నిషేధం విధించింది. ఈ దారం పర్యావరణానికి ప్రమాదమని భావించిన జాతీయ హరిత ట్రైబ్యునల్తో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. అయినా సంక్రాంతికి చైనా మాంజా విక్రయాలు ఇష్టారీతిన సాగుతున్నాయి. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి రహస్యంగా తీసుకొచ్చి విక్రయించేవారు. ప్రస్తుతం ఆ వ్యాపారం లాభసాటిగా ఉండటంతో ఎక్కడపడితే అక్కడ తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ చైనా మాంజా కారణంగా ప్రతి సంక్రాంతి సమయంలో ఎంతో మంది చనిపోతున్నారు. తీవ్రంగా గాయపడిన వారు ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ మాంజాతో పతంగులు ఎగురవేసే వారికి కూడా అనేక గాయాలవుతున్నాయి. అయినా మార్కెట్లో మాత్రం చైనా మాంజా విక్రయానికి మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. పోలీసులు సోదాలు చేసి కేసులు నమోదు చేస్తున్నా ఫలితం లేకుండాపోతోంది. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల చాలామంది.. గాయపడ్డ ఘటనలు నమోదయ్యాయి. ఈ దుస్థితి నెలకొనడానికి కారణం అధికారుల నిర్లక్ష్యం, వ్యాపారుల అత్యాశ, పతంగులు ఎగురవేసే వారి బాధ్యతారాహిత్యం అని చెప్పాలి.చైనీస్ మాంజా కారణంగా పక్షుల మరణాలకు లెక్కేలేదు. గాలి పటాలు ఎగరేసినప్పుడు తెగిపోయిన మంజా దారాలు చెట్లు, కరెంట్ తీగలు, స్తంభాలు, ఇళ్ల మధ్య వేలాడుతూ ఉంటాయి. పక్షులు ఎగిరివచ్చి వాటిలో చిక్కుకుపోయి మృత్యువాతపడుతున్నాయి. అందులో అరుదైన పక్షులు ఉంటున్నాయని, మాంజా కారణంగా కొన్ని జాతులు అదృశ్యమైపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా బైక్స్ మీద వెళ్లేవారికి ఈ మాంజా కారణంగా ముప్పు ఏర్పడుతుంది. అందుకే కొందరు వాహనదారులు ప్రత్యామ్నాయ దారులను అన్వేశిస్తున్నారు. తాజాగా గుజరాత్లో ఓ వాహనదారుడు.. చైనా మాంజా ముప్పు నుంచి తప్పించుకునేందుకు తన స్కూటీకి ముందు ఓ ఇనుప కడ్డీతో షీల్డ్లా ఏర్పాటు చేసుకున్నాడు. మా బాధను ఎవరూ అర్థం చేసుకోవడం లేదు. మాంజా తగిలితే ప్రాణం పోవడం ఖాయం. అందుకే ఈ ఏర్పాటు అంటున్నాడు. ఈ ఐడియా బాగుందని.. ఫాలో అయితే బెటర్ అని చాలామంది నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో కట్టల కట్టల డబ్బులు

భోపాల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: సినిమాల్లో చూపించినట్టుగానే గత కొంతకాలంగా మన దేశంలో కొంత మంది ప్రజాప్రతినిధుల ఇంట్లో భారీగా డబ్బు, నగదు, బాండ్లు లభ్యమవుతున్నాయి. ఆ మధ్య జార్ఖండ్ రాష్ట్రంలో హోం మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ( సోదాలు ( చేసింది.. ఆ సమయంలో అతని వద్ద భారీగా నగదు, బంగారం లభ్యమయింది.. దీంతో అధికారులకు దిమ్మతిరిగినంత పని అయింది.తాజాగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ కి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే హరి వంశ్ సింగ్ రాథోడ్ ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు జరిపారు. అలా సోదాలకు వెళ్లిన అధికారులకు దిమ్మతిరిగే షాక్ తగిలింది. అక్కడి దృశ్యాలు చూసి వారికి ఒక్కసారిగా ఒళ్ళు జలదరించింది. అక్కడ బంగారం చూస్తే కేజీఎఫ్ గోల్డ్ మైన్ కనిపించింది. నగదును చూస్తే.. ఆర్బీఐ మింట్ కాంపౌండ్ దర్శనమిచ్చింది. ఎందుకంటే అక్కడ ఆ స్థాయిలో నిలువలు ఉన్నాయి కాబట్టి.. బంగారం, కట్టల కొద్ది నగదు, వాహనాలు మాత్రమే కాదు అక్కడ ఉన్న మూడు మొసళ్ళను చూసి అధికారులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.గత ఆదివారం నుంచి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంట్లో సోదాలు జరుగుతున్నాయి. ఇతడితో పాటు మాజీ కౌన్సిలర్ రాజేష్ కేసర్వాణి ఇంట్లోనూ ఐటీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. జాతీయ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం సుమారు 155 కోట్ల రూపాయల పన్నును బిజెపి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఎగవేసినట్టు సమాచారం. మాజీ ఎమ్మెల్యే ఇంట్లో మూడు కోట్ల నదులతో పాటు బంగారం, వెండిని అధికారులు స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. బంగారం, వెండి విలువ కోట్లలో ఉంటుందట.మాజీ ఎమ్మెల్యే రాథోడ్, కేశర్వాణి ఇద్దరూ బీడీల వ్యాపారం చేసేవారు. ఇందులో కేశర్వాణి 140 కోట్ల వరకు పన్ను ఎగవేశారట. అయితే దానికి సంబంధించిన దస్త్రాలను సోదాల సమయంలో ఐటీ అధికారులు గుర్తించారు. మరోవైపు కేశర్వాణి స్థిరాస్తి వ్యాపారంలో కూడా ఉన్నాడు.. మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంటికి వెళ్ళినప్పుడు ఐటి శాఖ అధికారులకు ఒక చిన్న కుంటలో మొసళ్ళుకనిపించడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. వాటిని చూసి వారు వెంటనే అప్రమత్తమయ్యారు. కేశర్వాణి ఇంట్లో విలాసవంతమైన వాహనాలు ఉన్నాయి. పని కూడా బినామీ పేర్లతో ఉన్నాయి. రవాణా శాఖ నుంచి సమాచారం సేకరించి ఆ వాహనాల వివరాలను అధికారులు ఆరా తీస్తున్నారు.. ఇక ఇదే రాష్ట్రంలోని సాగర్ జిల్లాలో రాథోడ్ మొదట్లో వ్యాపారం చేసేవారు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. మంత్రి పదవి కోసం తీవ్రంగా కృషి చేశారు. భారీగా డబ్బు ఖర్చుపెట్టినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. రాథోడ్ తండ్రి హర్నాం సింగ్ రాథోడ్ గతంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో కీలకమైన మంత్రిగా పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆయన భారీగా డబ్బు సంపాదించారు. తన తండ్రి సంపాదించిన డబ్బు ద్వారా బీడీల వ్యాపారం చేసిన రాథోడ్.. ఆ తర్వాత అంచలంచలుగా ఎదిగాడు. చివరికి ఐటీ అధికారులకు ఇలా చిక్కాడు.

# వడ్డే ఓబన్న మనందరికీ స్ఫూర్తి

పుట్టపర్తి, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: వడ్డే ఓబన్న మనందరికీ ఆదర్శనీయుడని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. పుట్టపర్తి కలెక్టరేట్లో వడ్డే ఓబన్న 218 వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డి ఆర్ ఓ పార్థసారథి , వడ్డెర సంఘం నాయకులు హాజరయ్యారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా నిర్వహిస్తోందని తెలిపారు అందుకు కూటమి ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న ఆంగ్లేయులపై పోరాటం చేసిన యోధుడని అభివర్ణించారు. స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడుగా పనిచేశారని తెలిపారు. ఆంగ్లేయులు రైతులపై విధించిన శిస్తు రద్దు కోసం, ఆడపిల్లల రక్షణ కోసం వడ్డే ఓబన్న ప్రాణాలు లెక్కచేయకుండా పోరాటం చేశారని తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.వడ్డెర సమస్యలపై అసెంబ్లీ లో మాట్లాడే అవకాశం వచ్చినందుకుఎంతో గర్వపడుతున్నానని ఎమ్మెల్యే తెలిపారు.టీడీపీకి మద్దతుగా నిలిచిన వడ్డెర్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు వడ్డెర్లను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని వడ్డెర కార్పొరేషన్ కు అధిక నిధులు ఇచ్చి వారి జీవన విధానాన్ని పెంపొందించాలని కోరినట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చేర్చాలని తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014లోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపిణీ విషయాన్ని గుర్తు చేశారు. వడ్డెర కులస్తులు తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్నారని వారికి ఎల్లప్పుడూ కృతజ్ఞుడిగా ఉండి సంపూర్ణ సహకారాలు అందిస్తామని తెలిపారులను పూర్తిగా తీసుకోవాలని మాజీమంత్రి పిలుపునిచ్చారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించి అన్ని మండలాల్లో విగ్రహ ఏర్పాటు చేసే విధంగా స్థలాన్ని కేటాయించాలని పలువురు వడ్డెర సంఘం నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని కోరారు.

ఆధ్వర్యంలో నడుస్తుంది. పైకి హరీష్ రావు కనిపిస్తున్నా..ఆయనది నిమిత్తమైన పాత్ర. ఆయన గగ్గోలు బ్యాచ్‌లో ఉంటారు. అందుకే కేటీఆర్‌పై కేసు నమోదు కాగానే అడ్డదిడ్డమైన వాదనలు, అరుపులతో గగ్గోలు పెట్టాలని చూశారు. మొత్తంగా గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలుగా పనిచేసి వారంతా వచ్చి తమ సానుభూతి ప్రకటించి, దారాన్ని తాడులా పేనినట్లుగా ఒక్కటి కావాలనే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో భూకంపం వచ్చిందన్న భ్రమలు కలగించే పరిస్థితి ఉన్నట్లుగా చూపిస్తున్నారు. ఈ క్రమంలో కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. ఒకవేళ కెటిఆర్ అరెస్ట్ అయితే పార్టీని ఎవరు నడిపిస్తారన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే నేరుగా హరీష్ రావు చేతిలో పగ్గాలు పెట్టడం ఆ ఇంటి పెద్దలకు ఇష్ట లేదు. కెటిఆర్ పరోక్షంలో బీఆర్ఎస్ పార్టీని ఎవరు నడిపించాలనే దానిపై కేసీఆర్ కూడా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఫార్ములా ఈ రేస్ కేసులో ప్రభుత్వం వద్ద ఇప్పటికే అనేక బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఈ కేసు ఊరికే ముగిసేది కాదు. దర్యాప్తు జరుగుతూ పోతుంటే, మరిన్ని కొత్త విషయాలు బయటకు వచ్చేట్లున్నాయి. ఇలాంటి స్థితి కనిపిస్తున్న సందర్భంలో కేటీఆర్ చాలా అసహనానికి గురవుతున్నారని ఆయన ఎదురుదాడి విమర్శను బట్టి అర్థం చేసుకోవచ్చు. పైసా అవినీతి జరగలేదు..ప్రభుత్వ పరంగా జరగాల్సిన విచారణలో అవినీతి ఎక్కడుందని, ఇంకా గట్టిగా వాదిస్తూ.. లొట్టపీసు కేసు అని పదేపదే చెబుతున్నారు. ఇది ఆయనలోని అసహనాన్ని బయటపెడుతున్నాది. ఆయన లాయర్లు ఇది లొట్టపీసు కేసు కదని చెప్పే ఉంటారు. పదేపదే ఇదే పదం వాడుతూ, సిఎం ర ఏవంత్ రెడ్డిని కూడా అనరాని మాటలతో విమర్శలు చేసన్తా.. తనలోని ఇకపోతే÷-స్టేషన్‌ను బయటపెట్టుకుంటున్నారు. వందిమాగధులు చేరి, ఎంతగా



ఎదురుదాడికి పూనుకున్నా ఈ లొట్టపీసు గట్టి కేసు అని మున్ముందు రుజువు కాబోతున్నదనడంలో సందేహం అక్కర్లేదు. కపోతే ఈ లొట్టపీసు కేసులో 'విదేశీ కంపెనీకి పురపాలకశాఖ నేరుగా నిధులు చెల్లిస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయిన కేటీఆర్‌కు తెలియంది కాదు. కెటిఆర్ కూడా మళ్లీ తామే అధికారంలోకి వచ్చేది కనుక ఏమీ కాదన్న ధోరణిలో అతి విశ్వాసంతో ,,,అంతా తాను చూసుకుంటానని ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు భరోసా ఇచ్చి వుంటారు. ప్రజాధనం దుర్వినియోగమవుతుంటే కాపాడలేకపోవడం వాస్తవమే అన్న నిజాన్ని ఈ లొట్టపీసు కేసులో ఏ2గా ఉన్న నాటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ గుర్తించి వుంటారు. ఎసిబి విచారణలో ఆయన తప్పకుండా నిజాలు చెప్పేవుంటారు. కేబినెట్ ఆమోదం లేకపోవడం, ఆర్థికశాఖ అనుమతి తీసుకోకపోవడం వంటివి కెటిఆర్ మంత్రిగా తెలుసుకోకుండా చేసిన పనులు. అయితే ఏమీ కాదులే ..అంత మనదే రాజ్యం అన్న ధీమాలో కెటిఆర్ ఉండివుంటారు. అంతేనా అంటే ఇక కాబోయే సిఎంను నేనే అని కూడా భావించి ఉంటారు. అందుకే ఈ బరితెగింపు నిర్ణయం తీసుకుని ఉంటారు. సాధారణంగా ఇలాంటి కేసుల్లో ఎక్కువగా డాక్యుమెంట్లు, ఇతర ఆధారాల అనుగుణంగానే విచారణ జరుగుతుంది. ఇలాంటి విషయలు ఏవైనా అరవింద్ కుమార్ ఎసిబికి అందించివుంటే .. కేటీఆర్ పీకల్లోతు కష్టాల్లో

తన అడ్వకేట్లను అనుమతిస్తేనే విచారణకు హాజరవుతానని మొండికేయడం, విచారణకు రాకుండా వెనక్కి వెళ్లిపోవడం ద్వారా ఆయన తన దురుసుతనాన్ని ప్రదర్శించారు. ఈ కేసు మొదలయినప్పటి నుంచి గమనిస్తే...చట్టాలకు తాము అతీతులమనే అహంభావం ఆయన ప్రవర్తనలో కనిపిస్తున్నది. అంతేకాదు.. ఈ వ్యవహారంలో ఏసీబీ, ఈడీ కేసులు నమోదుచేసిన నాటి నుంచి కేటీఆర్ మీడియా ముందు దురుసుగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ కేసు ను ఓ లొట్టపీసు కేసుగా అభివర్ణించారు. ఆయనో లొట్టపీసు ముఖ్యమంత్రి అంటే ఇంకా పలురకాలుగా నోరుపారేసుకుంటూనే ఉన్నారు. ఎసిబి విచారణ నుంచి బయటకు వస్తున్న సందర్భంలో మీడియాతో మాట్లాడ వద్దన్నందుకు కూడా నోరుపారేసుకున్న తీరును చూశాం. కేసులకు, జైళ్లకు భయపడేది లేదని అంటూ వీరావేశం ఎత్తుతున్నారు.కానీ, ఆయన హైకోర్టు, సుప్రీంకోర్టు చుట్టూ తిరుగుతుండటం చూస్తే.. కేసులో దమ్ముందని, తనకు చుట్టుకుంటోందని గమనించి ఉంటారు. అందుకే కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు బయలుదేరుతూ, ఎసిబి విచారణ నుంచి వచ్చిన తరవాత కూడ మీడియా ముందుకువచ్చి, ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని విచక్షణా రహితంగా దూషించిన తీరు సభ్యసమాజం సిగ్గుతో తలదించు కునేలా చేసింది. కేసును రాజకీయ ప్రేరేపిత కుట్రగా చూపే ప్రయత్నంలో భాగంగా అసభ్యకర వ్యాఖ్యలను, అసంబద్ధ సవాళ్లను చేస్తున్నారు. నిజానికి నిబంధనలు పాటించకుండా పెద్ద మొత్తంలో నిధులు బదిలీ చేయడంతో హెచ్ఎండీఏ ఆదాయపన్ను శాఖకు రూ.8 కోట్లకు పైగా జరిమానా చెల్లించాల్సి వచ్చింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇక కెటిఆర్ స్థానంలో ఎవరుండి పార్టీని నడపాలన్నది వారి ముందున్న సమస్య. బహుశా కవిత ఈ భారన్ని భుజాన వేససుకునే అవకాశం లేకపోలేదు.

నుంచి ఉపశమనం పొందుతారని తాజా అధ్యయనం వెల్లడించింది. 'బ్రెయిన్ స్టిమ్యులేషన్' జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయన నివేదిక ప్రకారంశీర్ష నాడిని ఉత్తేజపరచినపుడు ఒత్తిడి, నైరాశ్యం నుంచి ఉపశమనం పొందవచ్చు. అమెరికాలోని 84 ప్రాంతాలకు చెందిన 500 మందిపై ఈ అధ్యయనం జరిగింది. వీరి ఛాతీ లోపలి భాగం లో పేస్‌మేకర్ వంటి డివైస్‌ను అమర్చి పరీక్షించగా వీరిలో నైరాశ్యం లక్షణాలు బాగా తగ్గాయి. అయితే ఈ విధానం ఖరీదు కాబట్టి ఇప్పట్లో ఈ విధానం ప్రజలకు అందుబాటులోకి రాకపోవచ్చు.

## నలుగురితో కలవకపోవడం.. ఒంటరిగా ఉండటం వల్ల ఇన్ఫెక్షన్ల ముప్పు..



న్యూఢిల్లీ: స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసుండటం మానసిక ఆరోగ్యాన్ని చక్కగా ఉంచడంతో పాటు గుండె జబ్బులు, గుండెపోటు, టైప్ 2 డయాబెటిస్, ఇన్ఫెక్షన్ల లాంటి వ్యాధులు రాకుండా నిరోధించే అవకాశం ఉందని తాజా అధ్యయనం తేల్చింది. యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్, ఫుడాన్ యూనివర్సిటీ యూకే బయె బ్యాంక్‌లోని 42 వేల మంది డాటాను విశ్లేషించిన తర్వాత ఈ వివరాలను వెల్లడించింది. నలుగురితో కలవకపోవడం, ఒంటరిగా ఉండటం వల్ల రక్తంలో ఉండే నిర్దిష్ట ప్రొటీన్లు ఇన్ఫ్లమేషన్(నొప్పి, మంట), రోగనిరోధక శక్తి ప్రతిస్పందన, ఒత్తిడి నియంత్రణ వంటి తీవ్ర అనారోగ్య పరిస్థితులను పెంపొందిస్తాయని వారు కనుగొన్నారు. ఆక్సిటోసిన్ లాంటి హార్మోన్లను ఏడీఎమ్ అనే కీలక ప్రోటీన్ నియంత్రిస్తున్నదని పరిశోధకులు గుర్తించారు. భావోద్వేగాలు, సామాజిక సంబంధాల ప్రాసెసింగ్‌కు బాధ్యత వహించే ఈ ప్రోటీన్ స్థాయిలు ఎక్కువైతే మరణ ముప్పు పెరుగుతుందని హెచ్చరించారు.

## హార్ట్ ఎటాక్ వచ్చే 30 రోజుల ముందు

## ఈ సంకేతాలు, లక్షణాలు కనిపిస్తాయి..

# జాగ్రత్త పడండి..!



ప్రస్తుత తరుణంలో చాలా మంది గుండె పోటుతో మరణిస్తున్నారు. ఒకప్పుడు కేవలం వయస్సు పైబడిన వారు మాత్రమే గుండె పోటు బారిన పడేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్‌తో ఉన్నట్లుండి కుప్పకూలి చనిపోతున్నారు. ఇవి జరగడానికి ముందే వచ్చే సంకేతాలను చాలా మంది గమనించడం లేదు. దీంతో అనర్థం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో యుక్త వయస్సులో ఉన్నవారు ఇలా చనిపోవడం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. అయితే హార్ట్ ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందే మన శరీరం మనకు కొన్ని సూచనలను, సంకేతాలను ఇస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా ఎలాంటి అనర్థం జరగకుండా మనం ముందుగానే పసిగట్టి చికిత్స తీసుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు. **కళ్ల కింద వాపులు..:** హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కొందరిలో పలు లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా నిద్రలేమి సమస్య ఉంటుంది. అసలు ఏమాత్రం నిద్ర పట్టదు. దీంతో కళ్లు వాపులకు గురవుతాయి. గుండె నుంచి రక్తం సరఫరా సరిగ్గా జరగకపోతే ఇలా జరుగుతుంది. అయితే కేవలం నిద్రలేమి సమస్యనే అయితే సరిగ్గా నిద్రపోతే ఈ లక్షణం నుంచి బయట పడవచ్చు. అలా చేసినా కూడా ఈ లక్షణం మాత్రం అలాగే ఉంటే అప్పుడు దాన్ని గుండె జబ్బుగా అనుమానించాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కళ్ల కింద బిళ్లలాగా వస్తాయి. వాటిల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి అలా బిళ్లల మాదిరిగా కనిపిస్తాయి. ఇలా ఉంటే చాలా డేంజర్. వీరికి అతి త్వరలోనే హార్ట్ ఎటాక్ వస్తుందని గుర్తించాలి. వెంటనే చికిత్స తీసుకోవాలి. **ఛాతిపై బరువు పెట్టినట్లు..:** రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం వల్ల కళ్లు వాపులకు గురై నొప్పులుగా ఉంటాయి. అసలు ఏం చేసినా ఈ నొప్పి తగ్గదు. ఈ నొప్పి అంతకంతకూ పెరిగిపోతుంటే వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. అదేవిధంగా కొందరికి కంటి చూపు కూడా పోయే ప్రమాదం ఉంటుంది. ఇలా గనక జరిగితే దాన్ని కచ్చితంగా గుండె సమస్యగా అనుమానించాలి. ఇక హార్ట్ ఎటాక్ వచ్చే ముందు ఛాతిలో బరువుగా ఉంటుంది. ఛాతిపై పెద్ద బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలాగే అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా మారుతుంది. ముఖ్యంగా మెట్లు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు ఈ విధంగా అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కచ్చితంగా హార్ట్ ఎటాక్‌కు సంబంధించినవే. కనుక ఇవి కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు. **ఎడమ వైపు నొప్పి ఉంటే..:** చాలా మందికి గ్యాస్ నొప్పికి, ఛాతిలో వచ్చే గుండె నొప్పికి తేడా తెలియదు. గ్యాస్ నొప్పి వచ్చి పోతూ ఉంటుంది. కానీ గుండె నొప్పి వస్తే అసలు తట్టుకోలేరు. సూదులతో పొడిచినట్లు వస్తుంది. అలాగే ఆ నొప్పి ఎడమ దవడ నుంచి ఎడమ భుజం మీదుగా ఎడమ చేయి కిందకు వ్యాప్తి చెందుతుంది. ఇలా గనక జరిగితే కచ్చితంగా దాన్ని గుండె పోటుగా భావించాలి. లేదంటే గుండె పోటు రాబోతుందని అర్థం చేసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఇలా కొన్ని రకాల సూచనలు హార్ట్ ఎటాక్ కు ముందు లేదా హార్ట్ ఎటాక్ వచ్చేందుకు కొన్ని రోజుల ముందుగానే కనిపిస్తాయి. వీటిని జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రాణాంతకం కాకుండా అడ్డుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు.

## చలికాలంలో వెచ్చగా ఉండాలా..

# అయితే రోజూ లవంగాలను తినండి..!



చలికాలం మరింత ముందుకు సాగింది. అనేక చోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో చలి నుంచి తమను తాము రక్షించుకునేందుకు చాలా మంది అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చలికాలంలో చలి నుంచి రక్షణగా ఉండేందుకు చాలా మంది ఉన్ని దుస్తులను ధరిస్తుంటారు. అలాగే తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేస్తుంటారు. అయితే చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో పలు ఆహారాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. వాటిల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలనుఈ సీజన్‌లో తీసుకోవడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అలాగే లవంగాలను తినడం వల్ల మనకు పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. కనుక ఈ సీజన్‌లో లవంగాలను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. కాళ్లు, చేతులు కూడా..: చలికాలంలో మనం శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను ధరిస్తుంటాం. అయినప్పటికీ మన కాళ్లు, చేతులు చల్లగా మారుతుంటాయి. న్యూట్రిషనిస్టులు చెబుతున్న ప్రకారం మన శరీరంలో రక్త సరఫరా లేనందువల్లే కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయట. అందుకనే మిగిలిన శరీరం మొత్తం వెచ్చగా ఉన్నప్పటికీ కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయి. అయితే లవంగాలను తినడం వల్ల కాళ్లు, చేతులను కూడా పూర్తిగా వెచ్చగా ఉంచుకోవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చలికాలంలో కచ్చితంగా లవంగాలను ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. లవంగాలను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో కాళ్లు, చేతులకు రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా ఆయా భాగాలు కూడా వేడిగా ఉంటాయి. లవంగాల్లో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తనాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా పెరుగుతుంది. ఫలితంగా చల్లగా ఉండే చేతులు, కాళ్లు కూడా వెచ్చగా మారుతాయి. ఇక లవంగాలను తినడం వల్ల పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ..: లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చాలా శక్తివంతమైనవి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. లవంగాల్లో యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు నొప్పి, దగ్గు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. లవంగాలలో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం జెర్మిసైడల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోట్లో ఉండే పుండ్లు కూడా తగ్గుతాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అధిక బరువు తగ్గుతారు..: లవంగాలను తినడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. లవంగాలను తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. లవంగాలు మన చర్మానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో చర్మం మృదువుగా మారి మెరుస్తుంది. అదేవిధంగా జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, మలబద్దకం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా లవంగాలతో మనం ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

## టీటీడీ పాలకమండలి బాధ్యత వహించి పదవులకు రాజీనామా

## మాజీ ఎంపీ మార్గాని భరత్

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11 : వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్ల జారీ కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు టీటీడీ పాలకమండలి బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని వైసీపీ నాయకుడు, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. శనివారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యంతోనే ఆరుగురు ప్రాణాలు కోల్పోయ్యారని , భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. టీటీడీ చైర్మన్, ఈవోల మధ్య సమన్వయ లోపం ఉందని స్పష్టంగా తెలుస్తుందని విమర్శించారు. చంద్రబాబు ప్రచార పిచ్చి వల్ల రాజమండ్రి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయ్యారని పేర్కొన్నారు. వైఎస్ జగ్ హయాంలో ఏనాడు, ఎక్కడా కూడా ఇటువంటి సంఘటనలు జరుగలేదని స్పష్టం చేశారు. క్షమాపణ చెబితే ప్రాణాలు తిరిగి వస్తాయా అని టీటీడీ చైర్మన్ వ్యాఖ్యానించడం దారుణమని అన్నారు. తిరుపతి ఒక బ్లాక్ డేగా మిగిలిపోతుందని అన్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈ ఘటనను సుమోటోగా తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. ఈ మొత్తం ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు.

## ఏపీలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11 : బీసీల ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ట్విటర్ వేదికగా వెల్లడించారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని, కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహా రెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని సీఎం పేర్కొన్నారు. ఆనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించామని ఆయన తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి మంత్రి లోకేష్ నివాళి అర్పించారు. వడ్డే ఓబన్నకు ఆదర్శంగా మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.





## విగ్రహరూపంలో స్వామిని పరిణయామాడిన మహాసాధ్వి సంక్రాంతిక ఇముందు ఏటా గోదా కళ్యాణం ప్రత్యేకం

శ్రీరంగం, యదార్థవాది ప్రతినిధి, జనవరి11 : మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్-వళై యాయ్' అని అంటుంటాం కదా. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదాదేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు వారి అవతారాల్లో. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదల గలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుడరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలో ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బందించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆంధాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీధికి చిత్రవీధి అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాహమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా కలిసి ఉన్నాడు. తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరులో విష్ణుచిత్తుడనే భక్తుడు ఉండేవాడు. ఈ విల్లిపుత్తూరులోనే శ్రీకృష్ణుడు, మర్రి ఆకు మీద తేలియాడుతూ లోకాన్ని రక్షించాడని నమ్మకం. అందుకే ఇక్కడి ఆలయంలోని ప్రధాన దైవం ఆ చిన్నికృష్ణుడే. విష్ణుచిత్తుడు నిత్యం ఆ కృష్ణునికి పుష్పమాలలని అర్పిస్తూ ఉండేవాడు. ఆయనను విష్ణుభక్తులైన ఆళ్వారులలో ఒకరిగా ఎంచి, ఆయనకు పెరియాళ్వారు అంటే - పెద్ద ఆళ్వారు అన్న గౌరవాన్ని కూడా అందించారు. అలాంటి పెరియాళ్వారు ఒకసారి తులసి మొక్కల కోసం పాదులు తీస్తుండగా ఒక పాప కనిపించింది. ఆమెను సాక్షాత్తూ భగవంతుని ప్రసాదంగా భావించి ఆమెను పెంచుకోసాగాడు విష్ణుచిత్తుడు. ఆమెకు 'కోదై' అంటే - పూలమాల అన్నపేరుతో గారాబంగా పెంచసాగాడు విష్ణుచిత్తుడు. ఆ పేరే క్రమంగా గోదాగా మారింది. గోదాదేవి చిన్ననాటి నుంచి కృష్ణుడి లీలలను ఆడుతూపాడుతూ పెరిగిందే. యుక్తవయసు వచ్చేసరికి ఆ భక్తి కాస్తా ప్రేమగా మారిపోయింది. కళ్లమూసినా, తెరిచినా ఆ నల్లనివాడే కనిపించసాగాడు. తన చుట్టూ ఉన్న స్నేహితురాళ్లంతా ఒకప్పటి గోపికలనీ, తానుండే విల్లిపుత్తూరు ఒకనాటి గోకులమని భావించసాగింది. అంతేకాదు! తన తండ్రి విష్ణుచిత్తుడు రోజూ భగవంతుని కోసం రూపొందించే మాలలను ముందు తనే ధరించి, తనలో ఆ కృష్ణుని చూసుకుని మురిసిపోయేది. ఈ దృశ్యం ఒకరోజు విష్ణుచిత్తుని కంట పడనే పడింది. తన కూతురు చేసిన పని వల్ల ఇన్నాళ్లూ ఆ దేవదేవుని పట్ల అపచారం జరిగిందని బాధపడ్డాడు. కానీ ఆ రోజు కృష్ణుడు అతనికి కలలో కనిపించి, గోదాదేవి సాక్షాత్తూ భూదేవి అవతారమేననీ, ఆమె వేసుకున్న మాలలను ధరించిడం వల్ల తనకు అపచారం కాదు కదా, ఆనందం కలుగుతుందనీ తెలియచేశాడు. ఇలాంటి సంఘటనలన్నీ గోదా మనసులో కృష్ణప్రేమని మరింతగా పెంచాయి. ఇలా సాగుతున్న గోదాదేవి ప్రేమకు, ఆ కృష్ణుడు లొంగక తప్పలేదు. దాంతో ఆయన విష్ణుచిత్తునికి కనిపించి, గోదాదేవిని శ్రీరంగానికి తీసుకురమ్మనీ? అక్కడ రంగనాథునిగా వెలసిన తాను గోదాదేవిని వివాహం చేసుకుంటాననీ చెప్పాడు. శ్రీరంగంలోని ఆలయ అర్చకులకు కూడా ఈ విషయాన్ని తెలియచేశాడు. కృష్ణుని ఆదేశాలను విన్న విష్ణుచిత్తుని సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. వెంటనే గోదాదేవినీ, విల్లిపుత్తూరులోని ప్రజలనూ తీసుకుని శ్రీరంగానికి బయల్దేరాడు. అక్కడ వారి రాక గురించి ముందే తెలిసిన అర్చకులు వారిని ఆలయంలోకి తీసుకువెళ్లారు. పెళ్లికూతురిగా గర్భగుడిలోకి ప్రవేశించిన గోదాదేవి, అందరూ చూస్తుండగా ఆ రంగనాథునిలో ఐక్యమైపోయింది. ఇదంతా మకర సంక్రాంతికి ముందు భోగిరోజు జరిగింది. అందుకే ప్రతి వైష్ణవాలయంలో భోగినాడు గోదాదేవికి, విష్ణుమూర్తితో కళ్యాణం జరుపుతారు.

నియోజకవర్గాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో అసెంబ్లీ స్థానాల సంఖ్య 225 కు పెరగనున్నాయి. అదే జరిగితే రాజకీయ ఆశావహులకు కొంతవరకు అవకాశాలు మెరుగుపడినట్టే. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25 పార్లమెంటు స్థానాలతో నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటయింది. ఇక తెలంగాణకు సంబంధించి 117 అసెంబ్లీ స్థానాలతో పాటు 17 పార్లమెంటు స్థానాలు మిగిలాయి. ప్రత్యేక పరిస్థితుల్లో రాష్ట్ర విభజన జరగడంతో.. పాలనా వికేంద్రీకరణ అవసరమని అప్పటి విభజన బిల్లులో స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన తో నియోజకవర్గాల సంఖ్య పెరగాలని అందులో పొందుపరిచారు. కానీ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అవుతున్నా నియోజకవర్గాల పునర్విభజన జరగలేదు. నియోజకవర్గాల సంఖ్య పెరగలేదు. కానీ 2026 నాటికి నియోజకవర్గాల పెంపు అనివార్యమని తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారంఏపీలో 25 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. ప్రతి పార్లమెంటు స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ సీట్లు ఉంటాయి. ఈ లెక్కన 175 స్థానాలు కొనసాగుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో.. ప్రతి లోక్సభ స్థానం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెంచాలన్న ఆలోచన ఉంది. 2026 ద్వితీయార్థంలో పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కానుంది. వీలైనంత త్వరగా పునర్విభజన ప్రక్రియ పూర్తి చేసి కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలను ప్రకటించాలని కేంద్రం భావిస్తోంది. కొద్ది రోజుల్లో జన గణనతో పాటు మహిళా బిల్లు కూడా ఆమోదం పొందనుంది. 2025లో జనగణను పూర్తిచేసి.. వెనువెంటనే మహిళా బిల్లును సైతం ఆమోదం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. అటు తరువాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కానుంది.ప్రస్తుతం ఏపీలో టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్, వామపక్షాలు ఉన్నాయి. టిడిపి కూటమిలో బిజెపి, జనసేన ఉంది. ప్రతిపక్ష హోదా దక్కకుండా ప్రధాన ప్రతిపక్ష పార్టీ మాత్రం వైసిపి. అదే సమయంలో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు కూడా ఉన్నాయి. అయితే అన్ని పార్టీల్లో నాయకులు ఆశావహులుగా ఉన్నారు. ప్రధానంగా టిడిపి కూటమి, వైసీపీలో ద్వితీయ శ్రేణి నాయకులు సైతం చట్టసభలకు ఎన్నిక కావాలని భావిస్తున్నారు. ఒకవేళ పునర్విభజనతో 50 అసెంబ్లీ స్థానాలు పెరిగితే.. అన్ని పార్టీల్లో ఉన్న ఆశావహులకు చాన్స్ దక్కే అవకాశం ఉంది.

## నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

**-డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ**

**-అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు**

నల్లగొండ, జనవరి 11 : అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫీయా నుంచి అక్రమ వసూళ్లు, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ఠ వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం. నాలుగు సంవత్సరాల క్రితం సదరు ఆఫీసర్‌కు బిడ్డ పుట్టడంతో పుట్టిన రోజు సందర్భంగా ఏటా నాలుగు తులాల చొప్పున ఇప్పటివరకు పదహారు తులాల బంగారం రెండు జిల్లాల సిబ్బంది నుంచి వసూలు చేసినట్లు లేఖలో ఆరోపించారు.

## ఆగని సైబర్ దాడులు



ముంబై, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11, : మోసగాళ్లు సాంకేతికతను తమకు అనుకూలంగా మలుచుకుని ప్రజలను మోసం చేసి సొమ్ము దోచుకుంటున్నారు. తాజాగా భారత్‌లో సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండడంతో ముంబైకి చెందిన ఓ వృద్ధురాలు రూ.1.5 కోట్లు పోగొట్టుకుంది. దక్షిణ ముంబైకి చెందిన 78 ఏళ్ల వృద్ధురాలు. ముంబై అత్యంత ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ బంధువు. తనపై మనీ ఫ్రాడ్ ఫిర్యాదు అందిందని పేర్కొంటూ మోసానికి పాల్పడ్డాడు. యుఎస్ నుండి తన కుమార్తెకు ఆహారం పంపడానికి ఒక వృద్ధ మహిళ కొరియర్ సర్వీస్‌ను ఉపయోగించడంతో స్కామ్ చేశారు. వృద్ధురాలు కొరియర్ చేయడానికి ప్రయత్నించగా, మరుసటి రోజు ఆమెను సంప్రదించిన వ్యక్తి తాను కొరియర్ కంపెనీ నుండి మాట్లాడుతున్నానని చెప్పాడు.వృద్ధురాలు అక్రమంగా సరుకులు రవాణా చేస్తుందని మోసగాడు భయపెట్టాడు. అలాగే వృద్ధురాలి పేరిట ఉన్న పార్శిల్‌లో వృద్ధురాలి ఆధార్ కార్డు, గడువు ముగిసిన పాస్‌పోర్టు, క్రెడిట్ కార్డు, 2000 అమెరికన్ డాలర్లు, అక్రమ వస్తువులు ఉన్నాయని తెలిపారు. అంతే కాకుండా వృద్ధురాలిపై మరికొన్ని ఆరోపణలు చేశాడుఆ తర్వాత వృద్ధురాలి నుంచి డబ్బులు వసూలు చేయాలనే లక్ష్యంతో మోసగాళ్లు పలు శాఖల ఉన్నతాధికారులను సంప్రదించారు. ఆడియో కాల్‌తో పాటు, ఉన్నతాధికారుల వేషధారణతో వీడియో కాల్ ద్వారా వృద్ధురాలిని సంప్రదించారు. ఆ తర్వాత అరెస్ట్ రిపోర్టుతో సహా పలు పత్రాలను బెదిరించారు. దీంతో భయపడిన వృద్ధురాలు వారి సూచనల మేరకు రూ.1.51 కోట్లను మోసగాళ్లకు పంపించింది. ఇలాంటివి దేశంలో ఎన్నో జరుగుతున్నాయి. మీ బ్యాంకు ఏటీఎం బ్లాక్ అయ్యిందనే, లేక కేవైసీ పేరుతో ఇలా రకరకాల సాకులు చెబుతూ జనాలను నిలువునా దోచుకుంటున్నారు.ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు జరుగుతున్నాయి. అందువల్ల, ఎవరైనా మిమ్మల్ని ఈ విధంగా సంప్రదిస్తే, ఏ కారణం బ్యాంక్ ఖాతా వివరాలు, డబ్బు లావాదేవీలు వంటి వివరాలు చెప్పవద్దు. పోలీసులు, ఆదాయపన్ను అధికారులమంటూ కాల్స్ చేసిన స్పందించవద్దు. ముఖ్యంగా బ్యాంకుల పేరుతో ఎవరు కాల్ చేసి వివరాలు అడిగినా ఎట్టి పరిస్థితుల్లో చెప్పవదని పోలీసులు సూచిస్తున్నారు.

## వైరా రిజిస్ట్రేషన్ ఆఫీసులో అర్ధరాత్రి రిజిస్ట్రేషన్లు

ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11 : కేరోజు 99 రిజిస్ట్రేషన్లు.. అది కూడా రాత్రిపూట.. ఇంతకీ ఆ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏం జరుగుతోంది? కోట్ల విలువైన భూమి.. రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ అయింది. ఇలా ఒకటి కాదు రెండు కాదు 99 దాకా రిజిస్ట్రేషన్లు జరిగిపోయాయి. రాత్రిపూట ఈ వ్యవహారం జరగడం అనుమానాలకు తావిస్తోంది. ఇలా రిజిస్ట్రేషన్ అయిన భూమి విలువ దాదాపు వందల కోట్లు ఉంటుంది. ఈ సంఘటన జరిగిన వెంటనే రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు ఉమ్మడి ఖమ్మం జిల్లనుంచి భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మంత్రులుగా ఉన్నారు. వీరిలో భట్టి విక్రమార్క సొంత మండలం అయిన వైరాలో 99 రిజిస్ట్రేషన్లు ఒక్కరోజు రాత్రి పూర్తి కావడం అనుమానాలకు తావిస్తోంది.. వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం వేదికగా రాత్రి సమయంలో ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరిగింది. ఈ వ్యవహారం రిజిస్ట్రేషన్లు స్టాంపులు శాఖలో కలకలం రేపుతోంది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం లో ఆమోదం పొందని స్థిరాస్తి ప్లాట్లకు 99 రిజిస్ట్రేషన్లు చేయడం విశేషం. వైరా అసెంబ్లీ నియోజకవర్గంగా ఉంది. ఇది ఖమ్మం నగరపాలక సంస్థకు దగ్గర్లోనే ఉంటుంది. వైరా పురపాలక సంఘంగా ఏర్పడింది. వైరా నియోజకవర్గ పరిధిలో కొనిజర్ల మండలం ఉంటుంది. జాతీయ రహదారి పక్కనే ఉండడంతో ఈ మండలంలో భూములకు విపరీతమైన ధరలు ఉన్నాయి. ఈ మండలంలో అనేకంగా స్థిరాస్తి వెంచర్లు ఉన్నాయి. కొన్ని వెంచర్ల నిర్వాహకులు ఎల్ ఆర్ ఎస్ పథకానికి దరఖాస్తు చేసుకున్నా అనుమతులు ఇంకా రాలేదు. అయితే క్రమబద్ధీకరణకు అనుమతులు లభించని ప్లాట్లకు వైరా సబ్ రిజిస్ట్రార్ ఏకంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం సంచలనం కలిగిస్తోంది. కొణిజర్ల మండలంలో తనికెళ్ళ, అమ్మపాలెం గ్రామాల్లో విస్తారంగా వెంచర్లు ఉన్నాయి. ఇక్కడ భూమికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఇక్కడ ఏర్పాటుచేసిన వెంచర్లలో సరైన నిబంధనలు పాటించలేదని ఆరోపణలు ఉన్నాయి.. గత ప్రభుత్వం అనుమతి పొందని లేఅవుట్లలో స్థలాలను రిజిస్ట్రేషన్లు చేయకుండా నిబంధనలు విధించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదేవిధంగా కొనసాగిస్తోంది.. లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. ఇప్పటివరకు 4.50 లక్షల దరఖాస్తులను పూర్తి చేసామని అధికారులు చెబుతున్నారు.. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిటిసిపి, రెరా అనుమతులు పొందిన వెంచర్లకు మాత్రమే రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోంది..ఎల్ ఆర్ ఎస్ లేకపోయినప్పటికీ గుట్టుగా రిజిస్ట్రేషన్లు చేయడం అనుమానాలకు తావిస్తోంది. దీని వెనక భారీగానే నగదు చేతులు మారిందని తెలుస్తోంది. ఈ విషయం తెలియడంతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రంగంలోకి దిగారు.. రిజిస్ట్రేషన్ లపై ఆరా తీశారు . ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని డిఐజికి ఆదేశాలు జారీ చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే రెవెన్యూ శాఖలో ప్రక్షాళన మొదలుపెట్టారు.. దాదాపు అందరి అధికారులను బదిలీ చేశారు. చాలాకాలం ఒకే చోట పని చేసిన అధికారులను మరో ప్రాంతానికి ట్రాన్స్ఫర్ చేశారు. రెవెన్యూ విభాగంలో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేశారు. ఇంత చేస్తున్నప్పటికీ ఇలా జరగడం రెవిన్యూ శాఖ ఉన్నతాధికారులకు మింగుడు పడటం లేదు.

### వైకాపా తుగ్గలి మండల అధ్యక్షులుగా అట్లా గోపాల్ రెడ్డి ఎన్నిక

తుగ్గలి, : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తుగ్గలి మండల అధ్యక్షులుగా అట్ల గోపాల్ రెడ్డి ఎన్నికయ్యారు.మండల పరిధిలోని గల పెండేకల్ గ్రామానికి చెందిన మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు,మారెళ్ళ సింగల్ విండో మాజీ అధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డికు వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులుగా పదవి ఇస్తూ వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుండి గురువారం రోజున ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ సందర్భంగా వైయస్సార్సిపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన అట్లా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కు, జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి కు, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కు మరియు మండల వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు పార్టీ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. మండలంలోని అందరి వైసీపీ నాయకుల మరియు కార్యకర్తల సమన్వయంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని గల వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు మండల అధ్యక్షుడిగా ఎన్నికైన అట్లా గోపాల్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలియజేశారు.

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా మారారు. వైసీపీని అధికారం నుంచి దించి కూటమి ప్రభుత్వాన్ని ఏపీలో తేవడంలో ప్రముఖ పాత్ర పోషించారు. అయితే పదేళ్ల నుంచి ప్రశ్నించడానికే వచ్చానన్న పవన్ కల్యాణ్ కేవలం జగన్ ను మాత్రమే ప్రశ్నిస్తూ పాలనలో లోపం జరిగినా, ప్రభుత్వ వైఫల్యం జరిగినా ఆయన పట్టించుకోవడం లేదు. ప్రశ్నించడం పూర్తిగా మానేసినట్లుందని నెట్టింట విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పవన్ కల్యాణ్ పొగడ్తలకే పరిమితమయ్యారంటున్నారు. ఏడు నెలల కాలంలో కనీసం ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పాపాన పోలేదన్న విమర్శలు ఆయన ఎదుర్కొంటున్నారు. పవన్ కల్యాణ్ అంటే సినీ హీరో గా అందరికీ అభిమానం ఉంటుంది ఆయన రాజకీయ రంగంలోనూ అలాగే వెలుగొందుతారని అభిమానులు నమ్మకం పెట్టుకున్నారు. అలాగే సొంత సామాజికవర్గమైన కాపులు కూడా ఎన్నికలకు ముందు పవన్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాయిస్ మాత్రం పూర్తిగా మ్యూట్ అయిపోయింది. ఏ ఘటన జరిగినా కనీసం ముందుగా స్పందించే పవన్ తన ప్రభుత్వంలో జరిగిన ఘటనలపై మాత్రం పెదవి విప్పకపోవడాన్ని విపక్షాలు సయితం ప్రశ్నిస్తున్నాయి. పార్టీ పదవుల విషయం సంగతి పూర్తిగా పక్కన పెట్టేశారని జనసేన నేతలే అంటున్నారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా తమకు అన్యాయం జరిగిందని నేతలు భావిస్తున్నారుఇదే సమయంలో తిరుపతి తొక్కిసలాట జరిగి గంటలు గడుస్తున్నా పవన్ కల్యాణ్ స్పందించకపోవడంపై నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. నీ ప్రశ్నలేమయ్యాయ్యా? అంటూ నిలదీస్తున్నారు. గేమ్ ఛేంజర్ ఈవెంట్ కు వచ్చి రోడ్డు ప్రమాదంలో అభిమానులు చనిపోతే గత వైసీపీ ప్రభుత్వం రోడ్లు వేయకపోవడమే కారణమని, అందుకే ప్రమాదం జరిగిందని అన్న పవన్ కల్యాణ్ తిరుపతి ఘటనపై ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలకు జనసేనాని వద్ద సమాధానం లేదు. ఆయన మౌనంగా ఉండటానికి కారణాలేంటని కూడా విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ లో పుష్ప సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో అందరినీ తప్పుపట్టిన పవన్ కల్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడరని అడుగుతున్నారు. ఇక నిన్న విశాఖలో జరిగిన బహిరంగ సభలోనూ ప్రధాని మోదీని, ముఖ్యమంత్రి చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తడానికే పవన్ కల్యాణ్ ఎక్కువ సమయం గడిపారని, అదే సమయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఊసు కూడా ఎత్తలేదంటూ కార్మిక సంఘాలు అంటున్నాయి. గతంలో విపక్షంలో ఉన్నప్పుడు అప్పటి వైసీపీ ప్రభుత్వమే ప్రయివేటీకరణకు కారణమని పదే పదే విమర్శలు చేయడమే కాకుండా విశాఖకు వెళ్లి కార్మికుల ఆందోళనకు మద్దతిచ్చిన పవన్ కల్యాణ్ కు ప్రధానిని సభలో ఆ విషయం అడగకుండా ఎందుకు ఉన్నారని కార్మిక సంఘాలు నిలదీస్తున్నాయి. అందుకే అధికారం అనేది ఎవరి చేతుల్లో ఉన్నా చేతులు, నోళ్లు మూతబడిపోతాయని అనుకోవడానికి పవన్ కల్యాణ్ ఉదాహరణ అని కామెంట్స్ వినపడుతున్నాయి.

-భారతీయులకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు

( **పెండ్యాల రామ్ కుమార్, మంథని** ) మతానికి కొత్త అర్థాన్ని, సేవకు పరమార్థాన్ని నిర్వచించి నరుడే నారాయణుడని, మానవసేవయే మాధవసేవ యని చాటిచెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద దేశ యువతకు సదా స్ఫూర్తిదాతగా నిలువాలని 1985లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజైన జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగా నిర్ణయించింది. బలమే జీవనం...బలహీనతే మరణం..నువ్వు దేనినైతే ఆలోచిస్తావో ఆవిధంగానే తయారవుతావు. నిన్ను బలహీనుడిగా భావించుకుంటే చివరకు బలహీనుడివే అవుతావు..శక్తిమంతుడిగా భావించుకుంటే శక్తిమంతుడివే అవుతావు. సమస్త శక్తి నీలోనే ఉంది. దానినే విశ్వసించు, నీవు బలహీనుడవని ఎప్పుడూ తలపోయకు..ధీరుడవై నిలిచి నీలోని దివ్యత్వాన్ని ప్రకటించు...అంటూ సమస్త మానవాళిని భయం వదలి సమాజ సేవకు నడుంకట్టాలన్నారు స్వామి వివేకానంద. ఉక్కునరాలు, ఇనుపకండరాలు, వజ్రతుల్యమైన ధృడసంకల్పం, మొక్కవోని విశ్వాసం గల వందమంది యువకులు చాలు...ఈదేశాన్ని ప్రపంచంలో అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపడానికి అంటూ ఎలాంటి యువత నేడు అవసరమో వివరించారు ఆమహనీయుడు. స్వామి సంక్షిప్త జీవిత చరిత్రకలకత్తాకు చెందిన ప్రసిద్ధ న్యాయవాది విశ్వనాథ దత్తా, ఆయన సతీమణి భువనేశ్వరీదేవి దంపతులకు నలుగురు కుమార్తెలు. ఒక మగబిడ్డ కావాలని భువనేశ్వరీ దేవి శివుణ్ని ప్రార్థించింది. 1863 జవనరి 12తేదీ మకర సంక్రాంతి

పనులు చేసినా, పెంపుడు జంతువులతో ఆటలాడుతూ తల్లి చెప్పే భారత, రామాయణ ఇతిహాసాలను శ్రద్ధగా వినేవాడు.పాఠశాలలో చేరింది మొదలు కళాశాల స్థాయి వరకు ఆ బాలుడిలో అసాధారణ మేధాశక్తి, అద్భుత జ్ఞాపకశక్తిని చూసి సహవిద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం ఆశ్చర్యపడేవారు. వివిధ క్రీడల్లో ప్రావీణ్యం చూపడంతోపాటు మూఢనమ్మకాలను నమ్మకుండా ధైర్యసాహసాలు ప్రదర్శించేవాడు. చిన్నప్పటినుంచే ధ్యానంపై దృష్టి నిలిపిన నరేన్ త్రాచుపాము సమీపించినా ధ్యానముద్ర వీడేవాడుకాదు. గదిలో బంధించినా నిరుపేదలను చూసి చలించి ఇంట్లో ఉన్నవన్నీ కిటికీలగుండా దానం చేసేవాడు. దేవుడంటే ఎవరు, ఎలా ఉంటాడో కనుక్కోవాలన్న తపనతో ఎంతమందిని అడిగి చూసినా ఫలితం లేకపోవడంతో దక్షిణేశ్వర కాళికాలయానికి వెళ్లి శ్రీరామకృష్ణ పరమహంసను కలుసుకున్నాడు. కోరుకుంటున్న శిష్యుడు, గురువు దొరికేసరికి రామకృష్ణులవారి సంతోషానికి, శిష్యుడి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. దైవసాక్షాత్కారం కోసం నిరంతర ధ్యానం చేశారు. పరివ్రాజకునిగా దేశసంచారం చేశారు. ఎన్నో క్షేత్రాలు తిరిగి భారతదేశంపై పూర్తి అవగాహనకు వచ్చారు. పేద ధనిక తేడాలకు కలత చెందేవారు. కన్యాకుమారి చేరుకుని ఆమె దివ్య సమక్షాన్ని అనుభూతి చెందిన స్వామిలో ఆధ్యాత్మికతతోపాటు దేశభక్తి మిళితమైంది. స్వామి ప్రసంగాలకు ముగ్ధులైన మద్రాసు ప్రజలు విరాళాలు సేకరించగా 30 ఏళ్ల వయసులో త్యాగభూమి నుంచి భోగభూమి అయిన అమెరికాకు వెళ్లారు. అక్కడ ఎన్నో కష్టాలు ఎదురైనా లెక్కచేయకుండా 1893 సెప్టెంబర్ 11న చికాగోలో ప్రారంభమైన సర్వమత మహాసభలో వివిధ మతాలకు చెందిన ప్రతినిధులు, దాదాపు 7వేల మంది శ్రోతలు ఉన్నసభలో స్వామి ప్రవేశించారు.



అమెరికా సోదర సోదరీమణులారా నామతం గొప్పదంటే..కాదు కాదు నామతం గొప్పది అంటూ కొట్లాడుకుంటున్న కాలంలో కాషాయం కట్టిన ఓ సాధారణ సన్యాసిగా చికాగోలోని సర్వమత సమ్మేళనంలోకి అడుగుపెట్టి ఓ నా అమెరికా సోదర సోదరీమణులారా అంటూ ఆత్మీయ సంబోధనతో ప్రపంచదేశాలకు భారతీయ సోదరభావాన్ని, ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. ఆయన ఆత్మీయ సంబోధన విని వేలాదిమంది లేచి రెండు నిమిషాలపాటు చప్పట్లతో ఆనందానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన అనర్గళంగా చేసిన విశ్వజనీన ప్రసంగానికి మంత్రముగ్ధులయ్యారు. అంతవరకు ఎవరికీ తెలియని స్వామి అసాధారణ ధార్మిక ప్రబోధకుడిగా కీర్తిగాంచారు. చికాగో వీధుల్లో వెలసిన ఆయన చిత్రపటాలకు వందనం చేయనివారు లేరంటే అతిశయోక్తికాదు. డిసెంబర్ 16న ఆయన మాతృభూమికి ప్రయాణమవుతుండగా ఆయనను వీడలేకనే అఖండ జనం ఆయనకు వీడ్కోలు పలికారు. మాతృదేశంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది.అనంతరం 1899 జూన్ 20న కూడా మరోమారు పాశ్చాత్య దేశాలలో పర్యటనకు వెళ్లివచ్చారు. తన నలభయ్యవ పుట్టిన రోజును చూడబోనని స్వామీజీ సూచించినట్లుగానే 1902 జూలై 4వ తేదీన రాత్రి 9:10గంటలకు స్వామీజీ మహాసమాధి పొందారు.

# బాపట్లలో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే

గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: బాపట్ల జిల్లాలుగా విడిపోయింది. గుంటూరు ఎంపీగా ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్ సెంట్రల్ మినిస్టర్ పదవి తగ్గించుకున్నారు. పల్నాడు ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలు గెలిచారు. బాపట్ల ఎంపీగా మాజీ ఐపీఎస్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ కూటమి నుంచి విజయం సాధించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మూడు ఎంపీ స్థానాలను తెలుగుదేశం పార్టీనే కైవసం చేసుకుంది.గుంటూరు ఎంపీగా గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ తన పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు అందరితో కలిసికట్టుగా ముందుకు వెళుతున్నారు. ఏదైనా అధికార కార్యక్రమం గనుక గుంటూరులో నగరంలో జరిగితే తప్పకుండా ఎమ్మెల్యేలు, ఎంపీ హాజరవుతున్నారు. ఒకటో రెండో సందర్భంలో తప్ప మిగిలిన సందర్భాల్లో వారి మధ్య ఎలాంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసుకుంటూ వెళ్తున్నారు. పల్నాడు జిల్లాలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా నరసరావుపేటలో ఏదైనా కార్యక్రమం జరిగితే స్థానిక ఎమ్మెల్యేలతో కలిసికట్టుగా ఆ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.గుంటూరుతో పోలిస్తే పల్నాడు జిల్లాలో అంతగా అందరు కలిసి పనిచేస్తున్న పరిస్థితులు కనిపించడం లేదు. కొన్ని సందర్భాల్లో ఎమ్మెల్యేలు మాత్రమే కార్యక్రమాలకు హాజరవుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఎంపీతో ఎలాంటి విభేదాలు లేకపోయినప్పటికీ పల్నాడు జిల్లాలో ఉన్న నేతలంతా కూడా సీనియర్లు అవ్వడంతో వారి కార్యక్రమాలు వాళ్లే నిర్వహించుకుంటున్నారు.బాపట్ల జిల్లాకు సంబంధించి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.. బాపట్ల ఎంపీకృష్ణ ప్రసాద్‌ల మధ్య విభేదాలు ఉన్నట్లు సోషల్ మీడియా కోడై కూస్తుంది. అయితే దాన్ని ఎమ్మెల్యే ఖండిస్తున్నప్పటికీ ఎంపీ ఆ ప్రచారం గురించి అసలు పట్టించుకోవడం లేదు. అయితే గెలిచిన రోజు నుంచి బాపట్ల పరిధిలోని ఎమ్మెల్యేలకి ఎంపీకి కొంత డిస్టెన్స్ ఉందనేది మాత్రం వాస్తవం అంటున్నారు కూటమినేతలు.. మరీ తీవ్రస్థాయి విభేదాలు లేవు కానీ, ఏదో చిన్న గ్యాప్ ఉందని అందుకే ఆ ఇద్దరు కార్యక్రమాల్లో కలిసికట్టుగా పాల్గొనడం లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.గుంటూరు పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో పెమ్మసాని చంద్రశేఖర్ సెంట్రల్ మినిస్టర్‌గా ఉన్నా నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలందర్నీ కలుపుకుని వెళుతున్నారు. ఎమ్మెల్యేలు కూడా ఆయనకు అంతే ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితేఅలాంటి పరిస్థితి బాపట్ల జిల్లాలో బాపట్ల పార్లమెంటు పరిధిలో లేదంటున్నారు. గతంలో బాపట్ల ఎంపీలుగా గెలిచిన అనేకమంది కేంద్ర స్థాయిలో కూడా చక్రం తిప్పిన వాళ్ళు ఉన్నారు.ప్రస్తుతం ఎంపీ కృష్ణ ప్రసాద్ రాజకీయాలకు కొత్త అయినప్పటికీ విద్యాధికులు కావడం, పోలీసు అధికారిగా రాజకీయాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తి కావడంతో బాపట్ల జిల్లా రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అందరూ భావించారు. అయితే అలాంటి పరిస్థితి కనిపించడం లేదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే అంటున్నారు. ఎంపీతో ఎమ్మెల్యేలు సమావేశాలు పెట్టుకోవడం.. ఎంపీ చొరవ తీసుకుని కోఆర్డినేషన్ మీటింగులు పెట్టడం కాని జరగకపోతుండటంతో ఎంపీకి ఎమ్మెల్యేలకు మధ్య గ్యాప్ ఉందని గట్టిగా ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన వర్మ, ఎంపీ కృష్ణ ప్రసాద్‌ల మధ్య గ్యాప్‌పై తీవ్ర స్థాయిలో ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే మాత్రం అటువంటిదేమీ లేదని ప్రెస్ మీట్ పెట్టి మరీ ఖండిస్తున్నారు.అయితే ఎవరు ఏ కార్యక్రమంలో కలిసి పాల్గొనకపోవడం, ప్రజా సమస్యలకు సంబంధించి కీలకమైనటువంటి నిర్ణయాలు ఇద్దరు కలిసి తీసుకోకపోవడం వల్లే అలాంటి ప్రచారం జరుగుతుంని స్థానికులు అంటున్నారు. మరి ఆ ఇద్దరు అలాంటి ప్రచారాలకి ఫుల్‌స్టాప్ పెట్టేలా కలిసి కనిపిస్తారోలేదో చూడాలి.

# మళ్లీ కవ్విస్తున్న చైనా

భారత్ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది భారత్‌ను ఇబ్బందులు పెట్టే చర్యలకు చైనా సిద్ధమవుతోంది. ఒకవైపు భారత్ సరిహద్దు దేశాలను చంకనెత్తుకొని, రెచ్చగొడుతూనే.. మరోవైపు, భారత్‌ను పరోక్షంగా ఇబ్బందులు పెట్టే చర్యలు చేస్తోంది. భారత సరిహద్దుకు సమీపంలో బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతి పెద్ద హైడ్రోపవర్ డ్యామ్‌ను నిర్మిస్తోంది. దీనితో, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలైన అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌లు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. చైనా వంకర బుద్ధి ఎప్పటికీ మారదేమో అన్నట్లే ఉంది. స్నేహం నటిస్తూనే గోతులు తీయడంలో చైనా చాకచక్యంగా వ్యవహరిస్తోంది. ఇటీవల, భారత్, చైనా బోర్డర్‌లో ఉన్న ఉద్రిక్తతలపై శాంతి ఒప్పందానికి ఓకే చెప్పిన చైనా.. ఆ తర్వాత, తన అసలు రూపాన్ని బయటపెట్టింది. ఇప్పటికే పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్న చైనా.. భారత్‌ను ఇబ్బంది పెట్టే విధంగా పాకిస్తాన్ నడుచుకోడానికి ఉసిగొల్పుతుంది. తాజాగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న అంతర్గత సమస్య వెనుక కూడా చైనా కుట్ర దాగి ఉందనీ.. భారత్‌తో ఉన్న సత్సంబంధాలు క్షీణించేలా చైనా పావులు కదిపిందనే ప్రచారం జరుగుతోంది. మాల్దీవుల్ని, శ్రీలంకను కూడా కంట్రోల్ చేసే దిశగా చర్యలు చేపట్టింది.ఒకవైపు భారతదేశం చుట్టూ ఉన్న దేశాలతో వ్యాపార, వాణిజ్య, దౌత్యపరమైన సత్సంబంధాలను కొనసాగిస్తూ ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తూనే.. మరోవైపు యుద్ధం వస్తే భారత్‌ను ఇక్కట్లకు గురి చేసే కీలక నిర్ణయాన్ని చైనా తీసుకుంటోంది. అరుణాచల్ ప్రదేశ్‌కు దగ్గరగా బ్రహ్మపుత్ర నదిపై అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్తు డ్యామ్‌గా పేరున్న ఈ డ్యామ్.. త్రీ గోర్జెస్ డ్యామ్ కంటే మూడు రెట్లు పెద్దదిగా నిర్మించనుంది. తాజాగా, ఈ డ్యామ్ నిర్మాణానికి చైనా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టిబెట్ ప్రాంతంలో భారత సరిహద్దుకు సమీపంలో ఈ డ్యామ్ నిర్మించేందుకు చైనా సిద్ధమవుతోంది.టిబెట్ తూర్పు అంచులో ఉన్న యార్లగు జాంగ్బో నది దిగువ భాగంలో ఈ జలాశయాన్ని నిర్మించనున్నట్లు చైనా మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 137 బిలియన్ డాలర్ల వ్యయంతో ప్రపంచంలోనే అతిపెద్దన్నా ప్రాజెక్టుగా ఈ డ్యామ్ నిలుస్తుందని పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టు విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని.. 2020లో చైనా పవర్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనా వేసింది. ప్రస్తుతం చైనాలో ఉన్న అతిపెద్దదైన త్రీ గోర్జెస్ డ్యామ్ సామర్థ్యం 88.2 విలియం కిలోవాట్ అవర్స్. అంటే కొత్త డ్యామ్ సామర్థ్యం దానికి మూడు రెట్లు అధికం. హిమాలయాల్లో పుట్టిన బ్రహ్మపుత్ర నది భారత్‌లోకి ప్రవేశించే ముందు అర్ధచంద్రాకారంలో వంగి ప్రవహిస్తుంది.నది పెద్ద యూటర్న్ తీసుకొని అరుణాచల్ ప్రదేశ్, అసోం గుండా బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. యూటర్న్ తీసుకునే ప్రాంతంలో భారీ లోయ దగ్గర ఈ డ్యామ్ నిర్మించాలని చైనా నిర్ణయించింది. 137 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి ఖరీదైన, భారీ ప్రాజెక్టుగా నిలుస్తుంది. అలాగే, బ్రహ్మపుత్ర నది అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రవేశించడానికి ముందు సుమారు 3 వేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. ఇక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే భౌగోళికంగానూ చైనాకు అనుకూలంగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుండటం వల్ల ఇక్కడే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని చైనా భావిస్తున్నట్లు తెలుస్తోంది.యార్లాంగ్ జాంబ్పో నదిపై ప్రాజెక్టు నిర్మించాలని అనుకుంటున్న ప్రాంతం ప్రపంచంలోనే అత్యధిక జల విద్యుత్తును ఉత్పత్తి చేయగలిగే అవకాశం ఉన్నవాటిలో ఒకటి అని చైనా పవర్ కన్‌స్ట్రక్షన్ అంచనా వేసినట్లు తెలుస్తోంది. అయితే, జల విద్యుత్ ఉత్పత్తి కోసం బ్రహ్మపుత్ర నదిలోని సగం నీటిని దారి మళ్లించేందుకు 20 కిలోమీటర్ల పొడవైన సొరంగాలు? నాలుగు నుంచి ఆరు వరకు తవ్వాలని చైనా ప్లాన్ వేస్తోంది. నమ్ చా బార్వా కొండల్లో తవ్వే ఈ సొరంగాలు ద్వారా సెకనుకు 2000 క్యూబిక్ మీటర్ల నీరు ప్రవహిస్తుంది.రక్షణ పరంగాను భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి. ఒకవేళ యుద్ధ పరిస్థితులు తలెత్తితే ప్రాజెక్టులో నిలువ చేసిన నీటిని ఒకేసారి విడుదల చేసి చైనా వాటర్ బాంబుగా ఉపయోగించే ప్రమాదం కూడా ఉందని నిపుణులు అంటున్నారు. అంత ఎత్తు నుంచి నీటిని విడుదల చేస్తే, భారత్‌లో ఈశాన్య ప్రాంతం అల్ల కల్లోలం అవుతుంది. అసోం, అరుణాచల్ వంటి రాష్ట్రాలు పూర్తిగా జల సమాధి అయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఆందోళన వ్యక్తం అవుతోంది.ప్రధాన నదుల్లో ఒకటైన బ్రహ్మపుత్ర నదిపై భారీ జల విద్యుత్ డ్యామ్ నిర్మాణంపై జిన్‌పింగ్ చాలా కాలంగా ప్లాన్లు గీస్తున్నారు. భారత్‌కు నష్టమని తెలిసినప్పటికీ సూపర్ డ్యామ్ నిర్మాణానికి తయారయ్యారు. గత కొన్నాళ్లుగా ఈ వ్యవహారంలో స్తబ్దుగాఉన్న చైనా ఇప్పుడు ఆ దిశగా చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ ఓ నివేదికను విడుదల చేసింది. చైనా ఎత్తుగడలకు సంబంధించిన కీలక అంశాలను ఈ నివేదికలో పొందుపరిచింది. ఈ నిర్మాణంలో సవాళ్లను కూడా ఇందులో పేర్కొన్నారు.బ్రహ్మపుత్ర నదిపై ఇలాంటి భారీ డ్యామ్ నిర్మాణం భూకంపాలకు గురయ్యే టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దులో ఉందని తెలుస్తోంది. టిబెటన్ పీఠభూమి టెక్టోనిక్ ప్లేట్‌ల పైన దాని స్థానం కారణంగా తరచుగా భూకంప కార్యకలాపాలకు లోనయ్యే అవకాశం ఉంది. కాబట్టి, ఈ డ్యామ్ నిర్మాణంలో భారీ ఇంజనీరింగ్ ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం కనిపిస్తోంది. ఇక, బ్రహ్మపుత్ర టిబెటన్ పీఠభూమి మీదుగా ప్రవహిస్తుంది. భారతదేశంలోకి ప్రవేశించే ముందు 25 వేల 154 అడుగుల అసాధారణ నిలువుగా ప్రపంచంలోని లోతైన లోయలో ప్రవహిస్తుంది.ఇక, 60 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగే ఈ మెగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే దిగువ ప్రాంతాలకు నీటికి కొరత ఏర్పడుతుందనే ఆందోళనలు ఉన్నాయి. అంతే కాకుండా వరదలు వంటివి సంభవించినప్పుడు గేట్లు ఎత్తేస్తే దిగువ ప్రాంతాలు కొట్టుకొని పోయే ప్రమాదం కూడా ఉంది. ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో కూడా? ఈ ప్రాజెక్టు గురించి ఇప్పటివరకు భారత్‌కి చైనా ఎలాంటి సమాచారం అందించలేదు.ఇక, చైనా అభివృద్ధి పేరుతో చేపట్టిన మొత్తం 60 ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనల్లో ఇది కూడా ఒకటి. ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లో సియాంగ్ నదిగా పేర్కొనే బ్రహ్మపుత్రా నదిని సజీవంగా ఉంచాలనే డిమాండ్ అరుణాచల్ ప్రభుత్వం ఎప్పటి నుండో చేస్తోంది.చైనా ఈ నది ప్రవాహాన్ని మళ్లిస్తే, సియాంగ్ సైజు తగ్గిపోతుందనీ.. పెద్ద మొత్తంలో విడుదలయ్యే వరద నీటికి సియాంగ్ లోయ తీవ్రంగా ప్రభావితం కానుందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇక, అస్సాం, బంగ్లాదేశ్ కూడా వరదల్లో చిక్కుకునే ప్రమాదం ఉంద గనుక.. ఈ ప్రాంతాల్లో భారీ వరదలు సంభవిస్తాయి. అందుకే, అధిక నీటి విడుదలను అడ్డుకోడానికి భారత్ పెద్ద పెద్ద నిర్మాణాలు కూడా చేయాల్సిన అవసరం వస్తోంది, అలాగే, ఎగువ ప్రాంతంలో ఉన్న చైనా, డ్యామ్ నిర్మాణంలో ఏకపక్షంగా వ్యవహరిస్తోంది కాబట్టి?. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా దూకుడు అడ్డుకట్ట వేయడానికి భారత్ కూడా సాంకేతిక, వనరుల విషయంలో తన సామర్థ్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తోంది.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలి

కామారెడ్డి, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు శనివారం మాచాపూర్ ఎంపీటీసీ పరిధిలో గల రేపల్లెవాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీ కోసం పనిచేయాలని మరియు ఎటువంటి పక్షపాతాలు లేకుండా ఖరారు చేసిన వ్యక్తికి అందరు కూడా సహకరించి కాంగ్రెస్ పార్టీ చేసే పనులను అభివృద్ధి దిశగా మార్చుతూ మన పల్లెలను అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని అందర్నీ కోరడం జరిగింది, ఇందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే మాట మేరకు పార్టీ బలోపేతం చేస్తామని మరియు వారి వారి గ్రామాల అభివృద్ధి కి పాటు పడతామని కొనియాడారు, ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య, మాజీ సరపంచ సాయిరాములు,సామల కృష్ణ, వెంకట్రాములు, ప్రవీణ్ రాకేష్, మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని పీడిస్తున్న అతి పెద్ద సమస్య గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి తమ అమూల్యమైన భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని, జిల్లాలో గంజాయి రవాణాను పోలీసులు సమర్థవంతంగా నిరోధిస్తున్నారని అన్నారు. జిల్లాలోని పోలీసుల స్వాధీనంలో ఉన్న మిగతా గంజాయిని కూడా ఏడతల వారిగా చట్ట ప్రకారం తగులబెట్టటం జరుగుతుందని తెలియజేసారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై పీడీ యాక్టులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎస్పీ వెంట అదనపు చంద్రయ్య,డిసిర్బీ సి.ఐ శ్రీనివాస్, ఆర్.ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11 : '2014లో స్పీకర్‌గా ఉన్న సమయంలో కోడెల శివప్రసాద్ రావు నరసరావుపేట బస్టాండ్ ఎదురుగా ఉన్న మార్కెట్ యార్డులో షాపు ఏర్పాటుకై కొంత స్థలం ఇచ్చారు. అందులో చిన్నపాటి టిఫిన్ హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నా. కానీ 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక హోటల్‌పై కన్నేసిన అప్పటి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మనుషులు దౌర్జన్యంగా లాక్కున్నారు. భర్తను కోల్పోయి ఏ ఆధారం లేని నా లాంటి అభాగ్యురాలు నుంచి దౌర్జన్యంగా హోటల్ లాక్కున్న వైసీపీ నేతలు సుబ్బారెడ్డి, లక్షణ్‌రెడ్డిపై చర్యలు తీసుకుని నా హోటల్ నాకు అప్పగించేలా చేయండి' అని వీరవల్లి వెంకాయమ్మ అనే మహిళ సీఎం చంద్రబాబుకు విన్నవించారు. హోటల్ దగ్గరకు వెళ్లిన ప్రతిసారీ జిల్లా, దుర్గి మండలం, మంగాపురంలో తనకు వారసత్వంగా వచ్చిన ఐదెకరాల పొలంలోకి గ్రామంలోని కొందరు వ్యక్తులు దిగనీయకుండా దాడికి పాల్పడుతున్నారని, గతంలో తన తల్లిని కూడా చంపారని మాచర్లకు చెందిన యరిపల్లి ముత్యాలమ్మ సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. 2009లో కూడా ఒకసారి తనను చంపేందుకు కుట్ర పన్నారన్నారు. పొలం సమస్యపై దుర్గి ఎమ్మార్వోను ఆశ్రయించినా ఎటువంటి చలనం లేదని వాపోయారు. బాధితుల సమస్యలు విన్న సీఎం పరిష్కారానికి హామీ ఇచ్చారు. అన్నక్యాంటీన్‌కు మొక్కపాటి శేషగిరిరావు, రాధాకృష్ణ అనే ఇద్దరు దాతలు రూ.1 లక్ష చొప్పున విరాళం ఇచ్చారు. చెక్కులను సీఎం చంద్రబాబుకు అందించారు. పేదల కడుపు నింపే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వానికి మద్ధతుగా ముందుకొచ్చినందుకు శేషగిరిరావు, రాధాకృష్ణను సీఎం చంద్రబాబు అభినందించారు.

# సత్వర న్యాయమే.. బాధితులకు స్వేచ్ఛ..

## రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్ రెడ్డి





సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11: ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాల పట్టణంలో ఫస్ట్ క్లాస్ సివిల్ జూనియర్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల, కొమరవెల్లి, ధూల్ మిట్ట, మద్దూర్ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను అందించేందుకు మేము బాధ్యతగా చేర్యాల పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లాయర్ ఉద్యోగం చాలా స్వేచ్ఛతో కూడుకున్నదని ప్రజలకు మంచి జరగాలంటే మీరు ఉత్సాహంతో పనిచేసి ఈ కోర్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు కాలయాపన చేయకుండా న్యాయ సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కోర్టు కేసుల పరిష్కారంలో నూతన టెక్నాలజీ చాలా ఉపయోగకంగా ఉంటుందని భవిష్యత్తులో ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ కూడా న్యాయ వ్యవస్థలో కీలకపాత్ర పోషించనున్నదని అన్నారు. కుటుంబ తగాదాల కేసులను సామాజిక స్పృహతో పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆర్థిక స్థితి గతంతో పోలిస్తే పెరిగిందని, 20, 30 సంవత్సరాలుగా ఎంతో కష్టపడితే అది సాధ్యమైందని. ఇప్పుడు పెరిగిన ఆర్థిక స్థితిని చూసి ఈ జనరేషన్ కు కష్టం విలువ తెలియకుండా పెంచరాదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వవలసింది ఆస్తులు, అంతస్తులు కాదని మంచి విద్యా క్రమశిక్షణ అందించాలని అన్నారు. సీనియర్ లాయర్లు జూనియర్ లాయర్లకు అవకాశాలు కల్పించి వారు వృత్తిపరంగా ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కోర్టు ఓపెనింగ్ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన మిమ్మల్ని చూస్తేనే ఈ ప్రాంతాల కోర్టు ఏర్పాటు ఎంత అవసరమో తెలుస్తుందని అన్నారు. జిల్లా ప్రిన్సిపాల్, సెషన్స్ జడ్జి సాయి రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు ప్రముఖ స్థానం ఉందని చేర్యాలలో కోర్టు ఏర్పాటుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఈ ప్రాంత పౌరులకు సత్వర న్యాయ సేవలు అందించేందుకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఈ ప్రాంత దీర్ఘకాలిక అభివృద్ధికి ఈ కోర్టు ఏర్పాటు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల కల చేర్యాలలో కోర్టు ఏర్పాటు అని దానిని సహకారం చేసినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి లు హైకోర్టు జడ్జిని మరియు జిల్లా జడ్జిని పూల బోకే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాసాధికారి సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిస్టిక్ జడ్జ్, సిద్దిపేట, జనగామ, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# తిరుపతి తొక్కిసలాటలో అసలు దోషి చంద్రబాబే

## సొంతవారికి పదవులు కట్టబెట్టడంలోనే బాబుకు శ్రద్ధ ఘాటు విమర్శలు చేసిన మాజీమంత్రి రోజా

తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11: తిరుపతి తొక్కిసలాట ఘటనలో అసలు ముద్దాయి సెం చంద్రబాబు నాయుడు అని మాజీమంత్రి ఆర్‌కె రోజా అన్నారు. తొక్కిసలాటతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్న సిఎం, డిప్యూటీ సిఎంకు బుద్ధిరాలేదని అన్నారు. చంద్రబాబు తన మనుషులను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, భక్తుల మీద ప్రేమ, అనుభవం లేనివారికి పదవులు ఇస్తున్నారని రోజా వ్యాఖ్యనించారు.హిందూవులంటే చంద్రబాబుకు గౌరవం లేదా అని రోజా ఆరోపణలు చేశారు. వెంకయ్య ' చౌదరి' కావడాన్నే పదవి ఇచ్చారా? తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయినా చంద్రబాబు మేల్కో లేదని, తిరుపతి తొక్కిసలాటలో మొదటి ముద్దాయి చంద్రబాబు అనే ఆమె అన్నారు. సరైన సంఖ్యలో పోలీసులను పెడితే తొక్కిసలాట జరిగేది కాదని, ఈ హత్యలు కూటమి ప్రభుత్వం చంద్రబాబు చేసినవేనని, లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని మీకు తెలియదా? మద్యం పాలసీని మారుస్తారు కానీ టోకెన్ సిస్టం ను మార్చరా?? అని ప్రశ్నిచారు. తొక్కిసలాటకు బాధ్యులైన వారిపై ఎఫ్ఐఆర్ ఎందుకు బుక్ చేయలేదు? అని రోజా మండిపడ్డారు. తొక్కిసలాటకు కారణమైన వారి తోలు ఎందుకు పవన్ తీయడం లేదు?? చౌదరి, బిఆర్ నాయుడ్ని శిక్షించడానికి పవన్ ఎందుకు భయపడుతున్నారని, కులం చూసి భయపడను అనే పవన్ ఇప్పుడెందుకు భయపడుతున్నారు. ఎస్పీ, టిటిడి పాలక మండలితో సహా అందరీపై కేసులు పెట్టాలని తిరుపతి తొక్కిసలాటను కోర్టులు సుమోటో తీసుకోవాలని తెలిపారు. తొక్కిసలాట తరువాత భక్తులు భయపడి దైవ దర్శనానికి కూడా రాలేదని, హిందూత్వాన్ని, మన దేవుళ్లను కాపాడుకోవడానికి స్వామిజీలు ఉన్నారన్నారు. పిఠాపురంలో మణికంఠ, చరణ్ కుటుంబాలను పవన్ ఎందుకు పరామర్శించలేదని వైసిపి మాజి మంత్రి రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. చెప్పాల్సింది క్షమాపణలు కాదు..బాధ్యులను శిక్షించాలన్నారు. టిటిడి ఛైర్మన్, ఈవో, జేఈవో తప్పు చేశారని పవనే చెప్తున్నారని రోజా స్పష్టం చేస్తున్నారు.

# ఐదుగురు మృతి పట్ల హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 11 : సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ లో హైదరాబాద్ కు చెందిన ఐదుగురు యువకులు గల్లంతై మృతి చెందడం పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర దిగ్భాంతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు అకాల మరణం చెందటం మనస్సును కలిచి వేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు కోరారు. పండుగ వేళ బిడ్డల్ని కోల్పోయి బాధలో ఉన్న కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వానికి విగ్యప్తి చేశారు.

# వడ్డె ఓబన్న పోరాటం.. భావితరాలకు స్ఫూర్తి

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాటం చిరస్మరణీయమని, భావితరాలకు స్ఫూర్తి మార్గమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నివారం వ్డడె ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ లక్ష్మీశ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం, ప్రజా ప్రయోజనాల కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఓబన్న పోరాటానికి సముచిత గుర్తింపునిచ్చి, ఆయన స్ఫూర్తిని ముందుతరాలకు అందించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వ్డడె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వడ్డె ఓబన్న పేద రైతులు, గ్రామస్థుల హక్కులు కాపాడేందుకు, వారికి న్యాయం చేసేందుకు బ్రిటిష్ వారిపై పోరాటం చేశారన్నారు. ఓబన్న త్యాగాలను, సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తుంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని.. ఆయన అందించిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, రాష్ట్రం, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, ఇన్‌ఛార్జ్ బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కనౌజ్‌లో ఘోర ప్రమాదం

లక్నో, జనవరి11: ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. కన్నౌజ్ రైల్వే స్టేషన్ లో నిర్మాణంలో ఉన్న భవనం పైకప్పు ప్రమాదవశాత్తూ కూలిపోయింది. దీంతో పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద కనీసం 20 మంది చిక్కుకుని ఉండొచ్చని ప్రాథమిక సమాచారం. ఇప్పటివరకు ఆరుగురిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద వారిని వెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనుల్లో భాగంగా పలు నిర్మాణాలు చేపట్టారు.

# నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో బర్తడే పార్టీ

-రోగుల ఇక్కట్లు పట్టించుకోని సిబ్బంది

-వైద్య సిబ్బంది తీరుతో

మండిపడ్డ రోగులు, బంధువులు



నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: ఆస్పత్రిలో రోగుల బాగోగులు చూడాల్సిన వైద్య సిబ్బంది బర్తడే పార్టీల పేరుతో విధులు మరిచారు. దీంతో రోగులు నిలదీయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఆస్పత్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. విధులు మరచి వినోదాల్లో మునిగి తేలిన ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తీరుపై రోగులు, బంధువులు దుమ్మెత్తి పోస్తున్నారు. రోగులను గాలికొదిలేసి జన్మదిన వేడుకలు చేసుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రినే ఏకంగా ఫంక్షన్ హాల్‌గా మార్చేసిన అధికారి తీరును నిరసిస్తూ ఆస్పత్రి ఎదుటే పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌పై రోగులు మండిపడ్డారు. ప్రతిమారాజ్ తన ఛాంబర్‌ను ప్రైవేట్ ఫంక్షన్ హాలుగా మార్చేసి బర్త్ డే వేడుకలు నిర్వహించారని రోగులు ఆరోపిస్తున్నారు. స్పత్రి సిబ్బంది మొత్తం ఒకే చోట చేరి వేడుకలు చేసుకుని సంబరాల్లో మునిగితేలారు. అయితే అదే సమయంలో ఆస్పత్రి సిబ్బంది తీరుతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్ష్మి అనే మహిళలకు ఫిట్స్ రావడంతో కుటుంబసభ్యులు ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రి వర్గాలు జన్మదిన వేడుకలు చేసుకుంటూ బాధితురాలిని నిర్లక్ష్యంగా వదిలేశారు. అనారోగ్యానికి గురైన భార్యను ఓ భర్త ఏడో అంతస్తు వరకూ తన భుజాలపైనే మోసుకెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. మరోవైపు స్కానింగ్ సెంటర్లు సైతం సిబ్బంది తెరవలేదు. అలాగే ఆస్పత్రిలో బెడ్లపై ఉన్న రోగులను సైతం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారంటూ పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రికి వస్తే తమను పట్టించుకోకుండా పార్టీలు చేసుకోవడం ఏంటని రోగుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, సిబ్బంది తీరును ఖండిస్తూ ఆస్పత్రి ఎదుటే ఆందోళనకు దిగారు. ప్రతిమారాజ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డ్యూటీలు ఎగ్గొట్టి బర్త్ డే పార్టీలు చేసుకోవడం ఏంటని, ప్రాణాలు పోయినా మీకు పర్వాలేదా? అంటూ పెద్దఎత్తున నిరసనకు దిగారు.

# తిరుమల అటవీ ప్రాంతంలో చిరుత సంచారం

తిరుమల, యదార్థవాది ప్రతినిధి, జనవరి11: తిరుమలలో చిరుత సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. అలిపిరి వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న టీటీడీ ఉద్యోగికి చిరుత కనిపించింది. చిరుతను చూడగానే అతను తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. దీంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టాడు. ప్రమాదంలో బాధితుడికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో అతడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న టీటీడీ అధికారులు అప్రమత్తమయ్యారు. చిరుత సంచారంపై భక్తులను అప్రమత్తం చేశారు. అలిపిరి సమీపంలో చిరుత సంచరిస్తున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. భక్తులందరూ అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని హెచ్చరిస్తున్నారు. మరోవైపు చిరుత సంచారంపై అటవీశాఖ అధికారులకు టీటీడీ సిబ్బంది సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు.. చిరుత కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దాన్ని పట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ట్రాప్ కెమెరాలు అమర్చడం సహా బోన్ ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చిస్తున్నారు.

# బిజెపి సిఎం అబ్యర్థి రమేశ్ బిధూడియే

## ఆప్ అధినేత కేజ్రీవాల్ వెల్లడి



న్యూఢిల్లీ,యదార్థవాది ప్రతినిధి, జనవరి11: దిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న తరుణంలో ఆప్, భాజపా ఒకదానిపై ఒకటి తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నాయి. ఈక్రమంలో తనకు ఉన్న సమాచారం ప్రకారం భాజపా సీఎం అభ్యర్థి రమేశ్ బిధూడీ అని ఆమ్‌ఆద్మీపార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌అన్నారు. ఇంతకుముందు దిల్లీ సీఎం ఆతిశీ కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. 'మాకున్న సమాచారం మేరకు రమేశ్ బిధూడీనే భాజపా తన సీఎం అభ్యర్థిగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. రెండుమూడు రోజుల్లో దీనిపై ప్రకటన రానుంది. సీఎం అభ్యర్థి అవుతున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు. దేశ రాజధాని విషయంలో ఆయన విజన్ ఏంటో చెప్పాలి. భాజపా తన అభ్యర్థిని ప్రకటించిన తర్వాత.. దిల్లీ అభివృద్ధి, ఇతర అంశాలపై సీఎం అభ్యర్థులు చర్చలో పాల్గొనాలి' అని కమలం పార్టీకి కేజ్రీవాల్ సవాల్ విసిరారు. దిల్లీ సీఎం అతిశీ లక్ష్యంగా రమేశ్ బిధూడీ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. 'సీఎం అతిశీ ఆమె తండ్రినే మార్చేశారు. గతంలో ఆమెకు ఒక ఇంటి పేరు ఉండగా.. ప్రస్తుతం మరో పేరును వినియోగిస్తున్నారు. అంతేకాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడిన అఫ్జల్ గురుకు క్షమాభిక్ష ప్రసాదించాలంటూ ఆమె తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేశారు' అంటూ ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీపై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తన నియోజకవర్గంలోని అన్ని రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా తీర్చిదిద్దుతాం' అని పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. తనపై చేసిన వ్యాఖ్యలకు దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ అగ్గిమీద గుగ్గిలమయ్యారు. ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఓట్ల కోసం ఇంతకు దిగజారుతారా అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. దిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే నెల 5వ తేదీన పోలింగ్, 8న ఓట్ల లెక్కింపు జరగనుంది.

యదార్థవాది

ఆదివారం 12-01-2025

# సినిమా



# సౌత్ వాళ్లు ఆ పనైనా మానిస్తేరు కానీ..
# సినిమాలు చూడటం మానరు : రాశిఖన్నా



'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కొలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకొచ్చింది.

# ఆ నొప్పులు సరదాగా ఉంటాయ్



టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విషయాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారిన పడినట్లు సమంత తెలిపింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలుకోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలుకోవాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణించిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసం మెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్‌లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.

# దూసుకపోతున్న గేమ్‌ఛేంజర్
## మొదటిరోజే రూ.186 కోట్లకు పైగా వసూళ్లు



రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించి అలరించాడు. అయితే ఈ సినిమా తొలిరోజే రికార్డు కలెక్షన్లు అందుకుంది. మొదటిరోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ. 186 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ ఫీట్ సాధించిన టాప్ టెన్ ఇండియన్ సినిమాలలో గేమ్ ఛేంజర్ కూడా నిలిచింది. ఇక మొదటి రోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలు చూసుకుంటే.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఈ చిత్రం ఫస్ట్ రోజు రూ. 294 కోట్ల వసూళ్లను రాబట్టింది. పుష్ప తర్వాత రాజమౌళి ఆర్ఆర్ఆర్ (రూ. 223 కోట్లు), బాహుబలి 2(రూ. 214 కోట్లు) చిత్రాలు ఉన్నాయి.

# ఆ ఊరి అమ్మాయితోనే ప్రభాస్ పెళ్లి
## ఆసక్తిగా మారిన రాంచరణ్ కామెంట్



టాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ ఎవరైనా ఉన్నారంటే.. అది మన డార్లింగ్ రెబల్ స్టార్ ప్రభాస్ మాత్రమే. ఆయన పెళ్లి కోసం ఒక్క తెలుగు రాష్ట్రాలే కాదు.. దేశమంతా ఎదురుచూస్తోంది. ప్రపంచంలోని ఫ్యాన్స్ కూడా ప్రభాస్ పెళ్లి ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. అయితే ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్‌ను రెబల్ స్టార్ పెళ్లాడుతారని అనేక వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటి వరకు అలాందేమీ జరగలేదు. ఓ రెండేండ్ల క్రితం భీమవరానికి చెందిన రాజుల అమ్మాయిని పెళ్లాడుతారని వార్తలు షికారు చేశాయి. ఈ వార్తలు కూడా గాసిప్‌గానే మిగిలిపోయాయి. ఇప్పుడు మళ్లీ ప్రభాస్ పెళ్లిపై వార్తలు షికారు చేస్తున్నాయి. ప్రభాస్ పెళ్లిపై మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హింట్ చేశారు. 'గేమ్ ఛేంజర్' సినిమా ప్రమోషన్స్ కోసం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. బాలకృష్ణ 'అన్ స్టాపబుల్' షోలో ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. బాలయ్య.. ప్రభాస్ పెళ్లి గురించి ప్రస్తావన తీసుకురాగా ప్రభాస్ ఫ్యాన్స్‌కు తీపి కబురు అందించారు. అవును.. షోలో ప్రభాస్ ఏ ఊరి అమ్మాయిని పెళ్లి చేసుకోనున్నాడో చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ అమ్మాయి ఎవరో కాదు.. పదహారు అణాల తెలుగు అమ్మాయి. పశ్చిమ గోదావరి జిల్లా గణపవరంకు చెందిన అమ్మాయిని ప్రభాస్ పెళ్లాడబోతున్నట్లు చరణ్ వెల్లడించినట్లు సమాచారం. దీంతో ఈ వార్తలు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయి. కాగా, ప్రభాస్ ఫ్యాన్స్ ఈ వార్త నిజం కావాలని గట్టిగా కోరుకుంటున్నారు. త్వరలోనే ప్రభాస్‌ను పెళ్లిపీటలపై చూడాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# మోకాళ్ల మీద తిరుమల మెట్లు ఎక్కిన నందిరాయ్



బిగ్‌బాస్ ఫేం నందినిరాయ్ మోకాళ్ళ మీద తిరుమల మెట్లు ఎక్కి దైవ దర్శనం చేసుకుంది. నందిని రాయ్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సినిమాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ సోషల్ మీడియాలో కొత్తకొత్త లుక్స్‌లో కనిపిస్తూ అందరి మతులు పోగొడుతుంది. అయితే ఈ భామకి దైవ చింతన ఎక్కువేనని ప్రకటించిన విషయం తెలిసిందే. తనకు సమయం దొరికినప్పుడల్లా తిరుమలకి వెళుతుంది ఈ భామ. అయితే తాజాగా నందిని రాయ్ తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంది. తొలి ఏకాదశి సందర్భంగా.. మెట్ల మార్గంలో మోకాళ్లపై ఏడుకొండలపైకి చేరుకొని.. తిరుమలేశుడిని దర్శించుకుంది. అద్భుతమైన అనుభవం.. దేవుడికి కృతజ్ఞతలు చెప్పలేకుండా ఉండలేకపోతున్నా.. మోకాళ్లపై కొండపైకి వెళ్లి గోవిందుడి ఆశీస్సులు పొందానంటూ వీడియోను షేర్ చేసింది. కాగా ఈ వీడియో ఇపుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ భామ తెలుగులో మాయ, మోసగాళ్లకు మోసగాడు, సిల్లీ ఫెలోస్, శివరంజనీ చిత్రాల్లో నటించింది. వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో గాలివాన వెబ్ సిరీస్ కూడా చేసింది. స్పెషల్ సాంగ్‌లో కూడా మెరిసింది నందినీ రాయ్. ఈ హైదరాబాదీ భామ తెలుగుతోపాటు కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో కూడా నటించింది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.